VISALAANDHRA VIJAYAWADA; PHONE: No 376

విశాలాంధ్ర

సంపుటి 9] విజయవాడ * 15 జూన్ 1960 * బుధవారం [సంచిక 78

న్యూస్ పేపర్ రిజిస్ట్రేషన్ నెం A-193

కుష్ఠు బొల్లి
మహాపీడలు సమస్త చర్మవ్యాధులు స్త్రీల కుసుమ వ్యాధులు మొదలగు సర్వవ్యాధులకు అమోఘమగు ఔషధ
40 రోజులలో అద్భుత గుణము
కేట్లగు సంపూర్ణ పుస్తకము వివరాలకు నేడే వ్రాయుడు
టి వి రెడ్డి & కో, (రిజిస్టర్డ్)
హెడ్డాఫీసు గోపాలపురము తూ॥ గో॥ జిల్లా

మీకిష్టమైన నూనెలోనూ నాటబెట్టుడు
కాశ్మీర్-కుసుమం
తేనెతుములను పెరిగించును అకాలనిరసనమానును
చరుము ఉపద్రవములకు
సాంతిలుక్స్
చరుము అపాయములకు
నంజుగాడు ఎండ్రపొడి & అపూర్వ ఔషధములు
మీ స్టాకిస్టులుగా వుండుటకు మీరిష్టపడినా?

విజయవాడ పారిశ్రామిక నగరానికు శ్రీ మనుభాయిషా ప్రారంభం

సివిల్ ఇంజనీరింగ్‌లోగల నైపుణ్యాన్ని పారిశ్రామికరంగంవైపు మళ్లించాలని సూచన

మధ్యరకం సిమెంటు, కాగితం పరిశ్రమల స్థాపనకు ఆంధ్ర పారిశ్రామికవేత్తలు పూనుకోవాలని విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జూన్ 14

విజయవాడలో నిర్మించబడిన పారిశ్రామికనగరాన్ని నేడు కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయిషా ప్రారంభోత్సవంచేస్తూ, ఆ ప్రదేశంలో సివిల్ ఇంజనీరింగ్ నైపుణ్యత హెచ్చుగా ఉన్నదనీ, దీనిని పారిశ్రామిక, సాంకేతిక రంగాల వైపుకూడా మళ్లించి మధ్యరకం, చిన్నరకం పరిశ్రమల వ్యాప్తికి కృషిచేయాలనీ అన్నారు

ఆంధ్రలో భారీపరిశ్రమల స్థాపన గురించి ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతానికి హైదరాబాద్‌లో ఉక్కుపోత పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణానికి, దానికి అనుబంధంగా సాంకేతిక శిక్షణా సంస్థ స్థాపనకు కేంద్రం అంగీకరించిందని చెప్పడంలేదు కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీతోబాటు మరో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు కూడా ఆంధ్రకు అవకాశం లభించవచ్చునని అన్నారు

రాష్ట్రంలో తొమ్మిదిచోట్ల పారిశ్రామిక వసతులను నిర్మించడంద్వారా పారిశ్రామికాభివృద్ధికి పథకం ఆంధ్రప్రదేశ్ త్వరగా ప్రారంభమైందని అన్నారు

కొత్తగా కాడ బందరు రోడ్డులో పారిశ్రామిక నగరాన్ని మధ్యతరగతి 22 లక్షల 88 వేల వ్యయంతో నిర్మించిన యీ పారిశ్రామిక నగరంలో కాల్లు తరగకుండగా నిర్మించిన 22 ఫ్యాక్టరీ భవనాలున్నాయి సైకిళ్ళ విడిభాగాలు, ఉక్కు పరికరాలు, మోటరు పంపులైన పరిశ్రమలు యీ ప్రదేశంలో ఉత్పత్తి ప్రారంభించాయి

ప్రారంభోత్సవ సభకు ప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు ఉక్కు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కేంద్ర మంత్రికి స్వాగతం చెబుతూ, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అవకాశాలను, యిబ్బందులను తెలియజేశారు (ప్రసంగం వేరే యిస్తున్నాము)

శ్రీమనుభాయిషా తమ ప్రసంగంలో పారిశ్రామికంగా వెనుకబడిన భారతదేశం సమస్యలూ సాంకేతిక విజ్ఞానపరమైన పారిశ్రామిక వ్యాప్తి తీసుకురావడానికి ఉద్దేశించబడినదనీ అన్నారు. పెద్దపెద్ద పరిశ్రమల ద్వారానే దేశమంతటినీ పారిశ్రామికవంతం చేయలేమనీ, మారుమూల ప్రాంతాలలో సైతం ఇటువంటి పారిశ్రామిక నగరాలు నిర్మించడంద్వారానే అపని చేయగలమని అన్నారు ఇంకా ఇలా అన్నారు

"భారతీయ ప్రణాళికా కాలంలో దేశంలో స్థాపించబడలచిన పదహారు పారిశ్రామికనగరాలలో విజయవాడ 49 వ నగరం తూర్పుకోస్తా ఎనిమిది నగరాలలో 1200 ఫ్యాక్టరీలు, 11 వేల మంది కార్మికులతో 15 కోట్ల పెట్టుబడితో సంవత్సరానికి 12 కోట్ల రూపాయల విలువగల సరుకులను తయారు చేస్తున్నాయి తూర్పుకోస్తా మిగిలిన 5వ పారిశ్రామిక నగరాలూ దీనికన్నా మరుగాయి

భారతీయ ప్రణాళిక కాలంలో ఇంతవరకు 37 కోట్లు పెట్టాయించబడింది ఈ పారిశ్రామిక నగరాలలో అనుబంధ పారిశ్రామిక వ్యవస్థ, గ్రామీణ పారిశ్రామిక నగరాలు, యూనివర్సిటీ పారిశ్రామిక నగరాలు కూడా ఉంటాయి భారతీయ ప్రణాళికలో మొత్తం మొయ్యగ్రామీణ పారిశ్రామిక నగరాలను నిర్మించదలిచాము "ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ ప్రణాళిక ఆఖరుకు 9 పారిశ్రామిక నగరాలు నిర్మాణం పూర్తి అవుతుంది ఇందుకు ఒక వేళ కొంత ఎక్కువ ఖర్చు అయినప్పటికీ ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది."

భారతీయ ప్రణాళిక కార్యక్రమం

శ్రీ మనుభాయిషా తమ తరువాత భారతీయ ప్రణాళికలో మధ్యరకం లఘు పరిశ్రమల అభివృద్ధికి తాము తీసుకోదలచిన చర్యలను వివరించారు

పెద్ద పెద్ద బ్యాంకులనుండి మధ్యరకం, లఘు పరిశ్రమలకు సహాయం లభించడం లేదనీ అందుకే ఇందుకు పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం ఇవ్వవలసి వచ్చిందనీ అన్నారు

మధ్యరకం లఘుపరిశ్రమల స్థాపన పెట్టుబడిలో ప్రభుత్వం కూడా పాలుపంచుకుంటుంది ఆ పరిశ్రమ నిలదొక్కుకోడానికి, విస్తరించడానికి తోడ్పడుతుంది ఇందులో ప్రధానాంశంగా ఉంటుందన్నారు

పారిశ్రామిక నగరాలలో ఫ్యాక్టరీ భవనాలను అద్దెకు తీసుకోగోరు వారికి వైయిద్యడం, పెట్టుబడిలో పాలుపంచుకుంటుంది, కార్పొరేషన్ ద్వారా అప్పులు యివ్వడం ఈ అన్నిమార్గాల ద్వారా పరిశ్రమ నెలకొల్పడానికి కావలసిన పెట్టుబడిలో నూటికి 95 వంతులు ప్రభుత్వం భరించడానికి సంసిద్ధంగా ఉందనీ, మిగిలిన 5 వంతులు పెట్టుబడితో ఆంధ్రలోని ఉత్సాహవంతులైన, విద్యావంతులైన యువకులు ముందుకు వచ్చి మధ్యరకం, లఘు పరిశ్రమలు నెలకొల్పగలిగితే శ్రీ మనుభాయిషా విజ్ఞప్తిచేశారు ఆంధ్రలో సివిల్ ఇంజనీరింగ్ నైపుణ్యం ఎక్కువగా ఉందనీ, అనేక భారీ ప్రాజెక్టులను వారు నిర్మించుకున్నారనీ అడుచేత ఈ మేధాసంపదను అక్కడ ఈ మధ్యరకం సిమెంటు రంగాలలో స్థాపించు తారనీ అన్నారు

ఇటు పారిశ్రామిక, సాంకేతిక రంగాల వైపు మళ్ళించి రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేయడంలో దానికి ఉత్సాహపడగలిగిన ఆంధ్ర యువకులు ముందుకు రావాలని అన్నారు విద్యుచ్ఛక్తి, మెకానికల్ ఇంజనీరింగ్‌లలో కూడా వారు ఆరితేరాలన్నారు

పెద్ద పరిశ్రమలు

ఆతరువాత ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొల్పదలచిన పెద్ద పరిశ్రమలను శ్రీ మనుభాయిషా వివరించారు

1961-62 లో ఆంధ్రలో, బహుశా హైదరాబాద్‌లో ఒక పోత పరికరాల ఫ్యాక్టరీ నెలకొల్పబడుతుంది ఇక్కడ సాంకేతిక శిక్షణ కేంద్రం కూడా నెలకొల్పుతారు

నిజాం సంస్థానం ఫ్యాక్టరీ విస్తరణ, అక్కడే కాగితం ఫ్యాక్టరీ స్థాపన, రాజమండ్రి కాగితం ఫ్యాక్టరీ విస్తరణ జరుగుతాయి కొత్తగూడెంలో నెలకొల్పదలచిన ఎరువుల ఫ్యాక్టరీతోబాటు ఆంధ్రలో మరొక ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించబడవచ్చునని తెలియజేస్తున్నాను ఇవి ఆంధ్రలో మేము ప్రస్తుతం స్థాపించదలచిన పెద్ద పరిశ్రమలు

ఈ పరిశ్రమలతోబాటు ఆంధ్రలో ఈ దిగువ మధ్యరకం లఘు పరిశ్రమల స్థాపనకు కేంద్ర సహాయపడటానికి సిద్ధంగా ఉంది అందుకు ఆంధ్రలో అన్ని రకాలైన కూలీలు, పనులు ఉన్నాయని నేను తలచుతున్నాను

(1) రోజుకు 50 నుండి 150 టన్నుల పరకు ఉత్పత్తిచేయగల సిమెంటు ఫ్యాక్టరీలను స్థాపించవచ్చు ఎక్కడ కున్నపురాయి దొరికితే ఫ్యాక్టరీలను స్థాపించవచ్చు (2) తవుడునుండి 70 నుండి 80 శాతం నూనె తీయవచ్చు ఖాద్య పదార్థంగా వినియోగించవచ్చు ఈ నూనె తీయడం ఎంతో ప్రయోజనకరమైన, కులభ సాధ్యమైన పరిశ్రమ (3) అదేవిధంగా ఆంధ్రదేశంలో కాగితం పరిశ్రమకు కూడా మంచి పరకులు ధారాళంగా లభిస్తాయి అందుచేత చిన్నరకం కాగితం ఫ్యాక్టరీ ఒకటి కూడా స్థాపించవచ్చు ప్రభుత్వం యివ్వదలచిన ఆర్థిక సహాయం తీసుకొని ఈ పరిశ్రమలను స్థాపించడానికి ముందుకు రావాలని కోరుతున్నాను

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, పరిశ్రమలకు ఆర్థిక సహాయం ఇవ్వడంలో ఆర్థిక శాఖలో ప్రస్తుతంఉన్న చిక్కులను, జాప్యాన్ని తొలగించడానికి కృషి యత్నిస్తామని అన్నారు ఇందులో పారిశ్రామికాభివృద్ధికార్పొరేషన్లను స్థాపించుకున్నామని తెలియజేశారు

ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల శాఖా డైరక్టరు శ్రీ అనిల్ జే మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం తేలికరకపు పెద్ద సాంకేతిక శిక్షణా కేంద్రం స్థాపించవలచిందనీ, దీని ఆంధ్రలోస్థాపించితే అందుకు తగిన భవనాలు వగైరా సౌకర్యాలు చూపించగలమని ఆంధ్ర ప్రభుత్వం సూచించిన మీదట హైదరాబాద్‌లో ఈ సాంకేతిక శిక్షణా సంస్థ స్థాపించడానికి అంగీకరించిందనీ చెప్పడంలేదు

చాలకాలంగా వ్యవసాయ ప్రాంతంగా ఉండిపోయిన ఆంధ్ర ప్రాంతానికి పారిశ్రామిక నగరాల ద్వారా పరిశ్రమల వ్యాప్తి జరుగుతుందనీ, ప్రతి జిల్లాకు ఇట్టికేంద్రాన్ని కృతీకరించాలి

2 కోట్ల సంతకాలు

జపాన్‌లో సైనికసంధికి వ్యతిరేకంగా

పెకింగ్, జూన్ 18

నూతన జపాన్ - అమెరికా సైనిక సంధికి వ్యతిరేకిస్తూ జపాన్‌లో ఇప్పటికి 2 కోట్ల మందికిపైగా ప్రజలు సరకరాలు చేశారనీ, ఈ సంతకాలు ఉద్యమం ఇంకా ఉధృతంగా సాగుతోందనీ ప్రముఖ జపాన్ పత్రిక "అకహాతా" ప్రకటించినట్లు టోకియోనుండి వార్తలు అందాయి

22 లక్షలమంది కేంద్ర ప్రభుత్వోద్యోగులసమ్మె

జూలై 11 నుండి ప్రారంభం కానున్నదని శ్రీ అల్వారిస్ ప్రకటన

భోపాల్, జూన్ 18

దేశంలోని 22 లక్షలమంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు జూలై 11 నుండి సమ్మెప్రారంభించనున్నారని కేంద్ర ప్రభుత్వోద్యోగుల కార్యాచరణ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారిస్ నేటి సాయంత్రం ఇక్కడొక ప్రకటనలో తెలియజేశారు

జూన్ 25 న ప్రభుత్వానికి సమ్మె నోటీసును అందజేయాలని సంయుక్త కార్యాచరణసంఘం నిర్ణయించిందని ఆయన తెలిపారు

శ్రీ అల్వారిస్ యింకా యిలా అన్నారు

"ఉద్యోగుల కోర్కెల విషయంలో ప్రభుత్వంతో స్నేహపూర్వకమైన ఒప్పందం కుదుర్చుకోవడానికి కార్యాచరణసంఘం తుదికరకు తన శాయశక్తులా కృషిచేస్తుంది అయితే అటువంటి ఒప్పందం కుదరక పోయినట్లయితే, ఉద్యోగులను జూలై 11 నుండి పనిచేయకుండ గైర్‌హాజరవ కలసిందిగా కోరడం మినహా కార్యాచరణ సంఘానికి మరో ప్రత్యామ్నాయ మార్గంలేదు

"రెండవ వేతనసంఘం చేసిన సిఫారసులు ఉద్యోగుల ప్రయోజనాలకు విరుద్ధంగా వున్నాయి 18 సంవత్సరాలనాడు అమలులోవున్న జీతాల స్కేళ్ళనే వేతనసంఘం సూచించింది

"పబ్లిక్, ప్రయివేటు రంగాలలో వున్న ఉద్యోగులపట్ల ప్రభుత్వం రెండురకాల విధానాలను అనుసరిస్తోంది"

అమెరికా సైడ్ విండర్ రాకెట్ల ప్రేలుడు

జపాన్‌లో దుస్సంఘటన · ఫలితంగా రెండు అమెరికన్ జెట్ ఫైటర్ల విధ్వంసం

పెకింగ్, జూన్ 14

ఈ నెల ఆరవతేదీన ఒకినావాలోని "నాహా" వద్ద అమెరికా "సైడ్‌విండర్ రాకెట్లు" అకస్మాత్తుగా ప్రేలిన ఫలితంగా రెండు అమెరికన్ జెట్ ఫైటర్ విమానాలు పూర్తిగా ధ్వంసమైనాయనీ, ఇద్దరు అమెరికన్లు గాయపడ్డారనీ టోకియోనుండి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి

ధ్వంసమైన ఈ రెండు అమెరికన్ జెట్ విమానాలు, వియత్నామ్ వద్ద తూర్పుఆసియా పర్యటన కార్యక్రమంలో ప్రారంభం కానున్నదనగా అమెరికా ప్రారంభించిన ప్రపంచ వ్యాపిత సైనిక వ్యూహంలో భాగంగా తీసుకొచ్చినవి (జపాన్) కన్పించాయి

ఒక ఆయుధ నిపుణుడు అనడంలో మండా తాగిరండువల్ల అకస్మాత్తుగా ఈ సైడ్‌విండర్ విమానాలు ప్రేలుతున్నాయి ["విస్తారా"]

ఐక్ వ్యతిరేక ప్రదర్శనలు

దక్షిణ కొరియాలో

టోకియో, జూన్ 18

దక్షిణకొరియాలో అమెరికన్ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ పర్యటనను వ్యతిరేకిస్తూ టోకియోలోని అమెరికా రాయబారి కార్యాలయం ముందు మూడువందలమంది కొరియా ప్రజలు ప్రదర్శనలు జరిపారు

సంజీవయ్యకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

రాజకీయ సభలో శ్రీ మంతెన వెంకట్రాజు వెల్లడి

రేపల్లె, జూన్ 18

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకువ్యతిరేకంగా, కాంగ్రెసు కార్యదర్శుల సంతకాలు సేకరించబడుతున్నవనే విషయం ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మంతెన వెంకటరాజు బయటపెట్టారు

నిన్న ఇక్కడ జరిగిన గుంటూరు జిల్లా రాజకీయ మహాసభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ మంతెన వెంకటరాజు ఇలా అన్నారు

"కాంగ్రెసులో కులమతవిభేదాలకు కాపులేదు ప్రతివారూ సైనికులవలసిందే

(మిగతా 4 వ పేజీలో)

ఫిలిప్పైన్స్‌లో ఐక్ వ్యతిరేక ప్రదర్శనలు

పెకింగ్, జూన్ 18

14వ తేదీన ఫిలిప్పైన్స్‌కు అమెరికా అధ్యక్షులు ఐసెన్‌హోవర్ రానున్నపుంగార్పణంలో ఆయన రాకను వ్యతిరేకిస్తూ పెద్ద ప్రదర్శనలు జరగనున్నవని ఫిలిప్పైన్స్ ప్రేడియోనివేదిక జాతీయ సంఘం కార్యదర్శి ఇగ్నాసియో లోపెజ్ ఒక ప్రకటనలో తెలియజేశారని మనిలా నుండి యిక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి

"ఫిలిప్పైన్స్‌పార్వభౌమాధికారాన్ని అమెరికా ప్రభుత్వం గౌరవించాలనీ ఫిలిప్పైన్స్ భూభాగంనుండి అమెరికన్ స్థావరాలను ఎత్తివేయాలి "కాతిపాలిగాని రాకెట్లు వద్దు" ఫిలిప్పైన్స్‌లో అమెరికా జారీచేస్తున్న ప్రత్యేక వ్యాపార పాస్పోర్టులను రద్దుచేయాలి" అని ప్రదర్శకులు ఎలుగెత్తి చాటుతున్నారు

ఇటలీ పత్రిక విమర్శ

రోమ్, జూన్ 14

ప్రస్తుత ఐసెన్‌హోవర్ తూర్పు ఆసియా పర్యటన వైఫల్యవ్యతిరేకంగా ఇటలీ కమ్యూనిస్టు పత్రిక "లా యూనిటా" తుంటపకీరుతంలో విమర్శించింది

అమెరికా-జపాన్ రక్షణ సంధి

తీర్మానంపై ఓటింగ్ వాయిదా

వాషింగ్టన్, జూన్ 18

అమెరికా-జపాన్ రక్షణ సంధి తీర్మానంపై ఓటు తీసుకోవడం వాయిదా వేయాల్సిందిగా అమెరికన్ సెనేటు విదేశ వ్యవహారాల సంఘం తీర్మానించింది

పై సంఘాధ్యక్షుడు, సెనేటర్ విలియం ఫుల్‌బ్రైట్ యీ సంధిపై రహస్యంగా 14 వ తేదీన ఓటుతీసుకోవాలని, వెంటనే దాన్ని సెనేట్ ఆమోదం కోరకు పంపించాలని తన వర్గం భావిస్తున్నట్లు తెలియజేశారు. కాని రహస్య సమావేశానికై జరిపే ప్రయత్నాలు రద్దయినవని తెలిపింది

27 వేలమంది పోలీస్ బందోబస్తుతో జపాన్‌లో ఐక్ పర్యటన

టోకియో, జూన్ 18

అమెరికా అధ్యక్షుడు జపాన్ పర్యటనకోసం వచ్చే ఆదివారంనాడు టోకియోనిమానాశ్రయంలో దిగి రాజప్రాసాదానికి వెళ్ళేవరకు దారిపొడవునా జపాన్ దేశం మొత్తం పోలీసుబందోబస్తులో నాల్గవవంతు - అంటే 26,700 మంది కావలావుంటారని దేశ రక్షణాధికారులు నేడు వెల్లడించారు

టోకియో నగరంలోవున్న పోలీసు బలగంతో 15 000 నుండి మాత్రమే అందుచేత వివిధ రాష్ట్రాలనుండి అదనంగా మరో 12 వేలమందినైనా రప్పించవలసి వస్తున్నది వీరంతా కలిసి విమానాశ్రయంనుండి 12 మైళ్ళ పొడవున్న మార్గంలో రక్షణ కలుగజేస్తారు

మొత్తం జపాన్ దేశానికన్న పోలీసుబలగం ఒకలక్షమంది వుంటారు

సోషలిస్టుపార్టీ వైఖరి

ఐసెన్‌హోవర్ రాక సందర్భంలో వ్యతిరేక ప్రదర్శనలు లేదనీయకుండా వుండాలని పాలక పార్టీ అయిన లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ చేసిన ప్రతిపాదనను జపాన్ సోషలిస్టు పార్టీ నిరాకరించింది

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ రాకను వ్యతిరేకించాలనే తమపార్టీ వైఖరిలో మార్పురావాలంటే ముందు జపాన్ ప్రధాని నొబుసుకె కిషి రాజీనామా పెట్టాలని యీ సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు ఇనెజిరో అసనుమ చెప్పారు

అయితే మొన్న అమెరికన్ సమాచార కార్యదర్శి జేమ్స్ హాగర్టీ వచ్చినప్పుడు జరిగిన ఘటనలవంటివి జరగకుండా జాగ్రత్త వహించాలని అమెరికా అధ్యక్షుని పర్యటనను వ్యతిరేకించే సంస్థలన్నిటికీ వీరొక విజ్ఞప్తి చేశారు

అరెస్టులు

టోకియో, జూన్ 14

గత శుక్రవారంనాడు అమెరికా సమాచార కార్యదర్శి హాగర్టీ ఇక్కడకు వచ్చినపుడు జరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శనలను పురస్కరించుకొని టోకియో ఉక్కుకర్మాగార కార్మిక సంఘం కార్యాలయంపై దాడిచేసి నలుగురు కార్మికులను అరెస్టు చేశామని నే డిక్కడ పోలీసులు ప్రకటించారు

ఇలాటి పోలీసు దాడే హోక్కైడో విశ్వవిద్యాలయానికి చెందిన ఒక టీచర్స్ ట్రైనింగు కాలేజీమీదకూడ జరిగింది కాని ఆదాడి చేసిన పోలీసులకు రాళ్ళవర్షం ఎదురైంది 20 మంది పోలీసులు, 18 గురు విద్యార్థులు గాయపడ్డారు పోలీసులు విద్యార్థి లెవరినీ అరెస్టు చేయలేదు

ఈ ఉక్కు కర్మాగార కార్మిక సంఘం కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యం క్రిందనున్న ప్రధాన కార్మిక సంఘాలలో ఒకటనిపోలీసులుచెబుతున్నారు ఈ సంఘం జపాన్ దేశంలోని అన్ని ఉక్కుపరిశ్రమల, గొట్టాల పరిశ్రమల కార్మికులకు చెందినది

హెలికాప్టర్‌తో రక్షించబడిన హాగర్టీకి వ్యతిరేకంగా చెలరేగిన పెద్ద ప్రదర్శనను లేదనెత్తినవారిలో యీ సంఘం ప్రధాన కార్యదర్శి ముసాషి మట్సుడ ఒకరనీ, వారిపై అరెస్టు వారంటు వున్నదనికూడా పోలీసులు అంటున్నారు

(ఈప్రదర్శనలన్నీ జపాను, అమెరికా సైనికసంధికి, ఐసెన్‌హోవరు రాకకూ వ్యతిరేకంగా జరగుతున్న సంగతి పాఠకులకు విదితమే.-సం)

అమెరికా అధ్యక్షుడు జపాన్ చేరకపుడు వారికోసాని, వారిని ఆహ్వానించి తోడ్కొని పోవడానికి వచ్చిన ప్రధాని హీరోహీటోకూడాని రక్షణపూటుందనే హామీయేమీ ఇవ్వజాలమని విద్యార్థి సంఘ ప్రతినిధులకు నేటి మధ్యాహ్నం ఒంటి గంటకు విలేకరులతో చెప్పారు ఐసెన్‌హోవరు హీరో హీరోలు ఇద్దరు కలిసి విమానాశ్రయం నుంచి రాజప్రాసాదానికి రథంపై కూర్చుండ్లు చొరరాని కారులు ఎక్కిపోనున్నారు ఆదాడు 15 వేలమంది విద్యార్థి ప్రదర్శకులను సమీకరిస్తామని ఆ ప్రతినిధి చెప్పారు

ఐసెన్‌హోవరు కార్యక్రమంలో మార్పు జరిగిందనీ, కాత్త కార్యక్రమాన్ని రేపో మాపో ప్రకటిస్తామనీ జపాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు

అమెరికా రక్షణ బలగాల ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, ఐసెన్‌హోవరు రాకకు ఒక అరగంట ముందువుంచీ విమానాశ్రయానికి పోయే దారిపొంటయే కాపలాలనూ పడవనీయమనీ, ఆ దారిపట్టి కలిసే ఇతర రూట్లన్నిటినీ కూడ పది నిముషాలు ముందుగానే మూసివేస్తాయనీ చెప్పారు

రచ్చకెక్కిన కాంగ్రెసు ముఠా తగవులు

శ్రీ వెంకట్రాజు ఉపన్యాసంపై కాంగ్రెసు వర్గాలలో కలకలం

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు, జూన్ 14

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు వ్యతిరేకంగా కాంగ్రెసు శాసనసభ్యుల సంతకాల సేకరణ జరుగుతున్నదని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ మంతెన వెంకట్రాజు బయటపెట్టడంతో ఇక్కడ కాంగ్రెసు వర్గాలలో కలకలం బయలుదేరింది

శ్రీ వెంకట్రాజు మొన్న గుంటూరు జిల్లా రాజకీయ మహాసభలో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని గురించి ప్రస్తావించి ఈ సంతకాల సేకరణోద్యమం విఫలంగా తప్పదని అన్నారు

ఈ వార్త పేరే ఇస్తున్నాం సం)

ఈ సంతకాల సేకరణోద్యమం కొనసాగుతున్నదని మొదట "విశాలాంధ్ర"లో ప్రకటింపబడిన వార్తను శ్రీ మంతెన వెంకట్రాజు ధృవీకరించడంతో ఇంతవరకు ఈ విషయమై మౌనముద్ర వహించిన కాంగ్రెసు ముఖ్యులు నాలుకలు కరుచుకొంటున్నారు

కాంగ్రెసులోని ముఠా తగవులను ఇలా రచ్చకీడ్చడం రాజకీయ విజ్ఞత అనిపించుకోదని పలువురు కాంగ్రెసు నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు

శార్వరినామ సంవత్సర
జ్యేష్ఠ బహు సప్తమి తె 3-40
శతభిషం సా 6-28

విశాలాంధ్ర

బుధవారం 15 6-1960

సామాజికాభివృద్ధి పథకాలు

"సామాజికాభివృద్ధి కార్యక్రమం అమలులో పెలుగులూ వున్నాయి, నీడలూ వున్నాయి కాని అందులో నీడలదే అగ్రస్థానం సమన్వయ కృషి కొరవడ్డది ఆదీ ప్రజా నీవ రూపంకంటే ప్రభుత్వకృషి రూపంలో వుంది సాధించిన ఫలితాలమీద ఆధారపడటం కంటే ఆశయం మీద ఆధారపడే యీ కార్యక్రమం కొనసాగుతోంది

"కొన్నిరంగాల్లోనూ, కొన్ని బ్లాకుల్లోనూ అభివృద్ధి వుంది అలాగే అభివృద్ధి స్తంభించి పోయిన రంగాలూ, బ్లాకులూ వున్నాయి మొత్తం మీద సత్ఫలితాలు చాలా వెనకబడి తక్కువస్థాయిలో వున్నాయి

సామాజికాభివృద్ధి ఫలితాల మదింపు నకు సంఘం సమర్పించిన నివేదిక సంవత్సరపు నివేదికలో ప్రకటితమైన అంచనా ఇది 13 రాష్ట్రాల్లో గల 18 సామాజికాభివృద్ధి కేంద్రాల లోటుపాట్లను పరిశీలించిన మీదట ఆ సంఘం యీ సమీక్ష ఇచ్చింది

కాని శ్రీనగర్‌లో జరిగిన సామాజికాభివృద్ధి మహాసభ, పైన చదివాకు ఆక్షేపణ తెలిపింది కేవలం 18 కేంద్రాలనుమాత్రం పరిశీలించి అటువంటి అభిప్రాయానికి రావటం అసమగ్రమూ, విచారకరమూనని ఆ మహాసభ ప్రకటించింది

మదింపు సంఘం పరిశీలించింది 18 కేంద్రాలే అయినా, ఆ సంఘం చేసిన సమీక్ష సర్వసాధారణంగా అన్ని సామాజికాభివృద్ధి కేంద్రాలకూ వర్తిస్తుందని అనుభవం చాటి చెబుతోంది

కొన్ని రంగాల్లోనూ, కొన్ని కేంద్రాల్లోనూ ఫలితాలు బాగున్నటు ఆ సంఘమే చెప్పింది. కాని అవి దేశవ్యాపితం కావనీ, కొన్ని ప్రత్యేకతలు మాత్రమే నని జగద్విదితం నీటిపారుదల విషయంలోనూ, సహకార సంస్థల పెరుగుదలలోనూ అభివృద్ధి వున్నట్లు ఆ సంఘం చెప్పింది అధునిక వ్యవసాయ పద్ధతులు సమ్మదిగా మాత్రమే వ్యాపిస్తున్నట్లు తెలిపింది 17 బ్లాకులలో పడబోతిరిగిన పారశాలల్లో ఆటపాటలకు అదనపు నిదుపాయాలేమీ కలిగించలేదన్నది 1959 ఆఖరు వరకూ విజ్ఞానాభివృద్ధికోసం నలకొల్పిన సామాజిక కేంద్రాలు, మహిళా మండలులూ, యువజన క్లబ్బులలో 60 శాతం నిస్తబ్ధంగా గాని, అరలు మూలబడి గాని వున్నాయని ఉల్లేఖించింది

కుటీర పరిశ్రమలనూ, చేతివృత్తులనూ అభివృద్ధిచేసి వ్యవసాయం మీద అవసరానికిమించి ఆధారపడిన అదనపు జనానికి పని కల్పించటం యీ పథకాల లక్ష్యం కాని ఆచరణలో కథ భిన్నంగా నడుస్తోంది తమ వృత్తుల్లో బ్రతుకుతెరువు గానక చేపివృత్తులవారే వ్యవసాయ పనుల్లోకి పోతున్న విషయాన్ని కూడా యీ సంఘం పేర్కొన్నది

ప్రజలు సామాజికాభివృద్ధి కార్యక్రమం తమ కార్యక్రమం అని భావించటమూ లేదు అందులో పాల్గొనేందుకు ఉత్సాహం చూపటమూ లేదు ప్రజలు ఐచ్ఛికంగా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారని వచ్చే ప్రభుత్వ ప్రకటనలలో కూడా చాలా అతిశయోక్తులున్నాయి ఖర్చు అంచనాలను బాగా పెంచి అందులో ప్రభుత్వ మిచ్చిన ధనంతో నే నిర్మాణాన్ని పూర్తిచేయటం, వాస్తవంగా ఖర్చుపెట్టని భాగం ప్రజల వంతుగా చిత్రించటం అనేక సందర్భాల్లో జరుగుతోంది ఈ లోటునుకూడా మదింపుస సంఘం స్పష్టంగా ప్రకటించింది

కనుక మదింపుస సంఘం చేసిన పరిశీలన పరిమితమైనదే తయినా అదివాస్తవ నిరర్థమైనదని అనేందుకు మాత్రం ఆస్కారంలేదు సామాజికాభివృద్ధికి ప్రజలు బాగా పాల్గొనస్వయంగా కృషి చేయాలనేది ఆశయం కాని అది ఎక్కడో అరుదుగా తప్ప జరగటంలేదు అందుకు ఊరవాలను పరిశీలించకపోతే ప్రభుత్వం పరిశ్రమలను చక్కదిద్దటం సాధ్యంగాదు

పారిశ్రామికాభివృద్ధిని సాధించటం, భూసంస్కరణలూ తదితర సంస్కరణలూ అమలుజరిపి సాంఘిక న్యాయం కలిగించటం పంచవర్ష ప్రణాళికల లక్ష్యం అందులో భాగమే సామాజికాభివృద్ధికార్యక్రమం కాని కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రజలకు ఉపయోగించే సంస్కరణలను అమలు జరపటంలో చాలా వెనకబడ్డాయి ఆదాయాల్లో వ్యత్యాసాలు తగ్గించడానికి, భూసంస్కరణలను సిసలుగా అమలుజరిపి సాంఘిక న్యాయం కలిగించడానికి ప్రభుత్వాలు చేసిన కృషి అత్యల్పంగా గాని, అసలే శూన్యంగాగాని వుంది

అవసరమైన ఆర్థిక సాంఘిక న్యాయాన్ని కలిగించమండా ప్రభుత్వాలు ప్రజలకు ఎన్ని విజ్ఞప్తులూ, ఉద్బోధలూచేసినా అవి అక్కరకు రావటంలేదు పాద్రాపం చేసిన సాంఘిక న్యాయాన్ని అమలుజరపడానికి ప్రభుత్వాలు పూనుకోవాలి అందుకు ప్రజలు తీవ్రాందోళన చేయాలి అదే సమయంలో ఉన్న పరిమిత అవకాశాలనూ, నిధులనూ అభివృద్ధి కార్యక్రమాలకై సద్వినియోగం చేసుకోవటం ప్రజలూ, ప్రజాసేవకులూ తమ కర్తవ్యంగా భావించాలి అందులో ఏమరపాటు కూడదు

ఇన్‌స్పెక్టరు జనరలు ప్రకటనపై విచారణ

పి యస్ పి నాయకుని డిమాండ్

భోపాల్, జూన్ 13

మధ్యప్రదేశ్ విధానసభలో ని ప్ యస్ పి గ్రూపు నాయకుడు శ్రీ విశ్వనాథ యాదవ తమస్కార్ ఆచార్య వినోబాభావే శాంతియాత్రపై పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు బాహాటంగా చేసిన ప్రకటనకు దారితీసిన పరిణామాలపై ఉన్నతాధికార విచారణ కేంద్ర హోం మంత్రిత్వశాఖ జరిపించాలని కోరారు

పోలీసు అత్యాచారాలపై ఒంటిపోటు రంగంలు స్థానికప్రజల ఆగ్రహావేశాలు ప్రారంభంగానే ప్రభుత్వం యిలో భావే శాంతియాత్రకు వ్యతిరేకత ప్రబలిందన్నారు

ఆచార్య భావే శాంతి యాత్రను రాష్ట్ర ప్రభుత్వం విచ్ఛిన్నం చేయకుండా కేంద్ర హోంమంత్రిత్వశాఖ చర్యలు తీసుకోవాలని, ఒకవేళ ప్రత్యేక డ్రామా చేసి నిష్పాక్షికముగా అందిపోటు రంగంలను ఎగదోయ చేయాలని కోరారు

మూడో ప్రణాళిక పెట్టుబడి ఎంత?

కేంద్ర ప్రణాళికా సంఘంలో విభేదాలు

న్యూఢిల్లీ, జూన్ 14

తృతీయ ప్రణాళికా పెట్టుబడి ఎంత వుండాలన్న విషయమై ప్రణాళికా సంఘంలో అభిప్రాయ భేదాలు తలెత్తినట్లు రూఢిగా తెలస్తోంది

దేశీయవనరుల్నింటినీసమర్థవంతంగా కూడగట్టుటలోగలిగితే, ఇదివరకు అనుకున్న దానికన్నా తృతీయ ప్రణాళికలో అదనంగా రు 1300 కోట్ల పెట్టుబడిని సంపాదించ వచ్చునని ప్రణాళిక సంఘంలోని ప్రొఫెసర్ మహాలనోబిస్ వర్గంవారు గట్టిగా వాదిస్తున్నట్లు తెలుస్తోంది

శ్రీ మహాలనోబిస్ అంచనాలనుబట్టి గత మార్చిలో "జాతీయాభివృద్ధి సమితి"కి సమర్పించిన ప్రణాళిక ముసాయిదాలో సూచించిన దానికన్న ఎక్సైజ్, కస్టమ్స్, అమ్మకంపన్న, ప్రావిడెంటు పన్నులద్వారా ఎక్కువ మొత్తం లభించాల్సి వుంటుంది

ఏమైనప్పటికీ ఈ సూచనను ప్రణాళిక సంఘంలోని మితవాద వర్గం త్రోసిపుచ్చింది ముఖ్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ సూచనను గట్టిగా వ్యతిరేకించినట్లు, పైగా ఈ సూచన అవాస్తవికమైనదనీ, అత్యాశతో కూడుకున్నదనీ కూడ అన్నట్లు తెలుస్తోంది

అయితే ప్రధాని నెహ్రూ జోక్యం కల్పించుకోవడం మూలాన, దేశీయ వనరులమీద తిరిగి మరోసారి అంచనావేసే కార్యక్రమాన్ని ప్రణాళిక సంఘం చేపట్టింది

పోతే కేంద్ర మంత్రివర్గమే తుది నిర్ణయం చేయవలసివుంది

ప్రణాళిక ముసాయిదాకు తుది రూపునిచ్చేందుకు ప్రస్తుతం మంత్రివర్గం అనేక వాయిదాలు సమావేశమవుతోంది ప్రణాళిక ముసాయిదాను ప్రజలు చర్చించేందుకుగా ఈ నెలాఖరుకు విడుదల చేయనున్నారని తెలుస్తోంది

ప్రస్తుతం మంత్రివర్గ దర్శనలో వున్న ముసాయిదా సూచిస్తున్నది ఉక్కు ఉత్పత్తిలోటా 956 వేల టన్నులు ఆహారధాన్యాల ఉత్పత్తిలోటా 1 కోటి నుండి 1 కోటి 50 లక్షల టన్నులు బొగ్గు 9 కోట్ల 50 లక్షల టన్నులు విద్యుచ్ఛక్తి 1 కోటి 18 లక్షల కిలోవాట్లు వస్త్రోత్పత్తి 580 కోట్ల గజాలు, ఎరువులు 10 లక్షలటన్నులు ఆటోమోబైల్స్ 1 లక్ష యూనిట్లు

మొదట్లో తృతీయ ప్రణాళిక పెట్టుబడి రు 10 000 కోట్లు వుండాలని సూచించింది ప్రొఫెసర్ మహాలనోబిస్ ఈ సూచనను ప్రధాని నెహ్రూ అంగీకరించారు అయితే ప్రణాళిక సంఘంలోని కొన్ని మితవాద వర్గాలు దీనిని సూచన అత్యాశతో కూడుకున్నదని వున్నదని చెప్పిన విషయమూ పాఠకులకు విదితమే [బి పి ఎ]

పెకింగ్‌లో భారత ఉద్యోగుల బృందం

సరిహద్దు సమస్య పరిశీలనకై

పెకింగ్, జూన్ 18

భారత - చైనా సరిహద్దు సమస్యను, చైనా అధికార బృందంతో కలిసి పరిశీలించేందుకు అయిదుగురు సభ్యులతో కూడిన భారత విదేశాంగ శాఖ ఉద్యోగుల బృందం ఒకటి నేడు పెకింగ్ చేరుకుంది

భారత ఉద్యోగుల బృందానికి, విదేశాంగశాఖలోని చైనా వ్యవహారాల ఉపశాఖ డైరెక్టరు జె యస్ ఝా నాయకుడు

ఢిల్లీలో ప్రశాంత పరిస్థితి

ప్రదర్శనను విరమించినట్లు

ఆరాలీనాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 18

నిన్న ఆకాలీల ఆందోళన సాగిన చాణక్యపురి ప్రాంతంలో ఈరోజు ప్రశాంతంగా ఉంది తమ ప్రదర్శనను విరమించినట్లు ఢిల్లీ అకాలీదళ అధ్యక్షుడు శ్రీ రజ్ పాల్ సింగ్ ప్రకటించారు మరుటల యుద్ధాప్రకారం తెలిపారు

సంఘర్షణల్లో నిన్న మరణించిన సిక్కు భక్తి కాయాకి పోలీసు అధికారులే, సిక్కు మత సాంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు జరిపించారు చనిపోయినది ఎవరో, వారి బంధువులు ఎవరో తెలియనందున ఈ విధంగా చేయవలసివచ్చిందని అధికారులు ప్రకటించారు

భవిష్యత్ కార్యక్రమం గురించి అడుగగా ఢిల్లీ అకాలీదళ నాయకుడు శ్రీ రజ్ పాల్ సింగ్ సమాధానం చెబుతూ, తమ ప్రదర్శనల కార్యక్రమం జూన్ 12వ తేదీకే పరిమితమైనదనీ, అందుచేత ఇంకా ప్రదర్శనలు సాగించే సమస్యలేదనీ అన్నారు

నిన్న ప్రదర్శకుల చేతుల్లో దెబ్బలు తిన్న ఒక కానిస్టేబుల్ జిల్లా మేజిస్ట్రేట్ ఎదుట సాక్ష్యం యిస్తూ ప్రదర్శకులు తలపాగా గుడ్డను తన పీకకు ముడివేసి తోడ్డుదెబ్బలు యిచ్చుకోబోతూ వెళ్ళారనీ, ఒక వృద్ధ సిక్కు తనను రక్షించి విడిపించాడనీ తెలియజేశాడు

కాంగ్రెసు బాధ్యుల అధికార దుర్వినియోగం

విచారించడానికి ఒక ఉపసంఘం ఏర్పడినట్లు శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 14

బాధ్యులైన కాంగ్రెసు సభ్యులు అధికార దుర్వినియోగం చేసినట్లు వచ్చే ఆరోపణలపై విచారణ జరిపేందుకు "ప్రముఖుల"తో ఒక ఉపసంఘం నియమింపబడినట్లు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రకటించారు

శ్రీ రెడ్డి యింకా యిలా అన్నారు ఇకమీదట తమ ఆస్తిపాస్తులను గూర్చి, ఆదాయాలు, ఖర్చులను గూర్చి కాంగ్రెసు వార్షిక పత్రాలను సమర్పించవలసిందిగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలలోని కాంగ్రెస్ మంత్రులను కాంగ్రెస్ పార్లమెంటు, రాష్ట్రశాసన సభాసభ్యులను కోరనున్నాను"

ఈ నిర్ణయాలను కాంగ్రెస్ కార్యవర్గం పూర్తి సమావేశంలో తీసుకున్నది నేటి ఉదయం శ్రీ సంజీవ రెడ్డి వీటిని పత్రికల వారికి విడుదల చేశారు

అధికార దుర్వినియోగం చేసినట్లు వచ్చే ఆరోపణలను విచారించడానికి నియమింపబడ ఈ ఉపసంఘం శాశ్వతమైనదని, ఈ ఉపసంఘంలో ఎవరెవరిని తీసుకోవాలో జాతీయోద్యమ రోజుల వారాలలో ప్రకటించగలమని ఆయన అన్నారు

ఈ నిర్ణయాలు సత్వరం అమలులోకి రానున్నాయని అన్నారు అటువంటి ఆరోపణ ఎవైనా ఈ రోజేగాకు అందినట్లయితే, వెంటనే నేను కనీసం ఒక్కడినైనా సాసరే ఉప సంఘాన్ని నియమించి విచారణ ప్రారంభిస్తానని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు

అంధ్ర దేవరు "సీతమ్మ లోకం"

విజయవాడ, జూన్ 14

"ఆంధ్ర దేశంలో భారీ పరిశ్రమలు నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించే విజ్ఞప్తులు "సీతమ్మ లోకం"లా ఉన్నాయి ఎన్నిసార్లు ప్రయత్నాలు చేసినా విఫల మవుతున్నాయి ఏదేళో పెద్ద పరిశ్రమలు ఆంధ్రకు వస్తాయని ప్రజలకు చెప్పి, చెప్పి మాకు విస్తుపోస్తూంది బోధన్‌లో న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ అన్నారు అది రాలేదు ఎవరికు కాగితం ఫ్యాక్టరీ పెట్టాలని నిర్ణయించాలేమో" అని ఆశ్చర్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నేడు విజయవాడ పారిశ్రామిక నగర్ ప్రారంభోత్సవ సమయంలో అన్నారు

అంతర్జాతీయ కార్మిక సభలో మరోసారి వాకౌట్

ఆసియా ఆఫ్రికా ప్రతినిధులచే

జెనీవా, జూన్ 18

ఇక్కడ సమావేశమవుతున్న అంతర్జాతీయ కార్మిక మహాసభలో దక్షిణాఫ్రికా కార్మిక శాఖ కార్యదర్శి జె ఎన్ హన్నా ప్రసంగించడానికి నిరసనగా రేపటి 15 ఆఫ్రికా, ఆసియా దేశాలకు చెందిన ప్రతినిధులు, పరిశీలకులు నేడు సభనుండి వాకౌట్ చేశారు

వీరితోబాటుగా కెనడా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా దేశాల కార్మికుల ప్రతినిధులు, వెస్టిండీస్ దీవుల సమాఖ్య తరఫున హాజరైన ప్రభుత్వ, కార్మిక సంఘాల ప్రతినిధులుకూడా వాకౌట్ చేశారు

ఇలా వాకౌట్ చేసిన వారిలో ఐక్య ఆరబ్ రిపబ్లిక్, మొరాక్కో, ట్యునీషియా ప్రతినిధులున్నారు

ఈ విధంగా వాకౌట్ చేసినవారు సుమారు 50 మంది వుంటారు వీరి ప్రతినిధి ఒకరు ఆ తర్వాత విశదీకరణలో "మాట్లాడుతూ "దక్షిణాఫ్రికా ప్రభుత్వం పంపిన" తామిచ్చిన విధంగా పల్కిపోయారు అని చెప్పారు

ఇదేవిధంగా యీసభలో దక్షిణాఫ్రికా పరిశ్రమాధికారుల ప్రతినిధి హాగ్ లూబ్బాన్ ప్రసంగించడానికి తయారైనప్పుడు కూడ కామంతా మళ్ళీ వాకౌట్ చేస్తామన్నారు

ఈ వాకౌట్‌లో ఆస్ట్రేలియా, కెనడా, ఎథియోపియా, ఘనా, గినియా, ఇండియా, లైబీరియా, మొరాక్కో, న్యూజిలాండ్, పాకిస్తాన్, ట్యునీషియా, ఐక్య ఆరబ్ రిపబ్లిక్ ప్రతినిధులున్నారు

పశ్చిమ సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, బెల్జియన్ కాంగో, కామరూన్, ఘానా రిపబ్లిక్, కాంగో రిపబ్లిక్, దహోమే గాబాన్, ఐవరీకోస్టు రిపబ్లిక్, మాలిసమాఖ్య, రువాండ - ఉరుండి, సిరియా లియోన్, ఇటాలియన్ సోమాలీలాండ్, టోగో, అప్పర్ వోల్టా రిపబ్లిక్, వెస్టిండీస్ సమాఖ్య దేశాల పరిశీలకులుకూడా వాకౌట్ చేసినవారిలో ఉన్నారు

స్థానికసంస్థలోని కార్మికుల కోర్కెలదినం: జూన్ 20వ తేదీ

జరపాలని పిలుపు

రాజమండ్రి, జూన్ 18

స్థానికసంస్థల కార్మికుల కోర్కెల దినం ఈ నెల 20వ తేదీన జరపాలని ఆంధ్ర మున్సిపల్ అండ్ లోకల్ బోర్డుస్ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం పిలుపు ఇచ్చింది

కార్యవర్గ సమావేశం నిన్న రాజమండ్రి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో ఉపాధ్యక్షులు శ్రీ రాతు నాగయ్యగారి అధ్యక్షతను జరిగింది

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బూరాడ శ్రీరామమ్యగారు రాష్ట్రయూనియన్ ఏప్రిల్ 18వ తేదీన సమ్మె నోటీసు యిచ్చిన తదనంతర పరిణామాలను, స్థానిక సంస్థలలో కానిపనిచేస్తున్నది సాధించినవిజయాలను వివరించారు అయితే ప్రభుత్వం స్థానిక సంస్థలలో పనిచేయు రోడ్డుకూలీలు, గార్డెనర్సు, సైట్ వాచర్సు, మలేరియా సిబ్బంది మొదలగు 'వర్క్‌ఛార్జిడ్' పనివారి విషయంలోనూ, మైనర్ ఎంపాయీతి కార్మికులవిషయంలోనూ పేకమిటీ రెండవభాగం నిర్ణయాలు అమలుజరుపుటకు అవుసరమైన ఉత్తరవులను జారీ చేయనందువల్ల, స్థానిక సంస్థలలోని కాల్పరకరగతికి చెందిన సిబ్బందికి పేకమిటీ మొదటిభాగంలో అంగీకరించిన 26-1-40 స్కేలు అమలు జరపనందువల్ల రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల కార్మికులు ఎలా ఆందోళన చెందుతున్నదీ తెలియజేశారు రాష్ట్రయూనియన్ తరఫున మంత్రుల వద్దకు రాయబారం వెళ్ళినప్పుడు ఈ సమస్యలన్నిటిని జూన్ నెల అనంతరం సమావేశంకానికి కట్టుబడి వస్తామని ఆర్థికమంత్రి హామీ యిచ్చినప్పటికీ, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ రాష్ట్రయూనియన్‌కు యీ విషయాలపై యిచ్చిన సమాధానం చాలా అసంతృప్తిని కలుగచేస్తున్నదని, అందుచే కార్మికులను ప్రభుత్వమే తిరిగి ఆందోళన లోనికి తీసుకొని వస్తున్నదని తెలియజేశారు

కార్యదర్శి నివేదిక, విస్తృతరూపాత కార్యవర్గంవారు యీ సమయాలపై చర్చించి యీ దిగువ నిర్ణయాలు చేశారు

స్థానిక సంస్థలలో ఇంజనీరింగ్ శాఖలో గ్యాంగ్ కూలీలు, గార్డెనర్సు, ఎలక్ట్రికల్ కూలీలు, శానిటరీ శాఖలోని మలేరియా సిబ్బందికి స్థానికసంస్థలయాజమాన్యాన నడిపే ఉన్నత, ప్రాథమిక పాఠశాలలలోని సైట్ వాచర్సు, స్వీపర్సు మొదలైన కేటగిరీలను రెగ్యులర్ సర్వీసులోనికి తీసుకొని పేకమిటీ రెండవ భాగపు జీతాలు 1-10 59 నుండి వారందరికి వెంటనే అమలుజరపమని ప్రభుత్వం ఉత్తర్వు పరిపాలని, అదే సమయంలో స్థానిక సంస్థలలోపనిచేసే జాల్రవరకగతికిస్తోంది అందరూ పేకమిటీ మొదటి భాగంలో సిఫారసుచేసిన కనీస జీతం స్కేలు 26-1-40, 1960 ఏప్రిల్ నెలనుండి అమలుపరుపుమని ప్రభుత్వం జూన్ నెల ఎసెంబ్లీలో ప్రకటించాలని కోరుతూ తీర్మానించారు

ఈ కోర్కెల పాధనకు రాష్ట్రయూనియన్ తరఫున జూన్ నెల 4వ వారంలో మంత్రులవద్దకు రాయబారం పెళ్ళుటకు ఒకకమిటీనిఎన్నుకున్నారు

జూన్ 20వ తేదీన కోర్కెలను ప్రతిబింబిస్తూ, 'కోర్కెల దినం జరపాలని, ఆరోజు బహిరంగసభలు, ఊరేగింపులు జరిపి తీర్మానాలను టెలిగ్రామ్ ద్వారా ప్రభుత్వానికి పంపాలని బ్రాంచి సంఘాలను ఆదేశిస్తూ తీర్మానించారు

26-1-40 స్కేలు అమలు జరుపుతామని ప్రకటించిన అంతపురం, నిడదవోలు, అనకాపల్లి, నరసరావుపేట మొదలగు మునిసిపల్ కౌన్సిళ్ళకు అభినందిస్తూ, మిగిలియున్న మున్సిపల్ కౌన్సిళ్లు, పంచాయతీ బోర్డులు యీ న్యాయమైన కోర్కెలు బలపరుస్తూ తీర్మానించి ప్రభుత్వానికి పంపవలసినదిగా రాష్ట్రంలోని వివిధ మున్సిపల్ కౌన్సిళ్ళకు, పంచాయతీ బోర్డులకు విజ్ఞప్తి చేశారు బ్రాంచి సంఘాలు, కౌన్సిల్లు, పంచాయతీ బోర్డులు యీ కార్యక్రమాన్ని చేపట్టుటకు కృషి చేయాలని ఆశించారు

యూనియన్ ప్రతినిధులతో సంప్రతించకుండా కార్మికులను అక్రమంగా సస్పెండు చేయడం, జరిమానాలు విధించడం మొదలగు చట్టవిరుద్ధచర్యలు జరుపు అమలాపురం, పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ల చర్యలను తీవ్రంగా నిరసిస్తూ తీర్మానించారు

దుస్తులు, చెప్పులు, తలపాగాలు, నూనె, కబ్బులు మొదలగు సౌకర్యాలు కౌన్సిళ్ళ ప్రమేయం లేకుండా ప్రభుత్వం ప్రతి సంవత్సరం జరపరికి లోపున స్థానిక సంస్థల కార్మికులకు సమకూర్చి చయాలని కోరారు

స్థానికసంస్థల కార్మికులకు 30 రోజుల జీతం, శెలవు అమలు జరపాలని కోరారు

ప్రొగాటూల్స్ కార్మికసంఘం నాయకుడు కామ్రేడ్ దాసును కార్యవర్గం వారు అభినందించి ఉద్యమానికి విచారాన్ని పెలిబుచ్చుతూ, హంతకుని శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

రాష్ట్రవ్యాప్త వర్కర్సు యూనియన్ నాయకుడు శ్రీ వాకాడ లక్ష్మయ్యగారి అకాలమరణానికి సంతాపాన్ని పెలిబుచ్చారు

ప్రభుత్వ డిపార్టుమెంటు కార్మికుల కోర్కెలను బలపరుస్తూ, ప్రభుత్వం వారి న్యాయమైన కోర్కెలను అంగీకరించి సమ్మెలేకుండా చేయాలని విజ్ఞప్తి చేశారు

పరిశ్రమాభివృద్ధి సమాన స్థాయిలో జరగాలి

లైసెన్సింగ్ పద్ధతిని వికేంద్రీకరించాలని శ్రీ కొండా లక్ష్మణ్ సూచన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జూన్ 14

తృతీయ ప్రణాళిక కాలంలో సాధ్యమైనంత శీఘ్రంగానూ, విస్తృతంగానూ పరిశ్రమలను నెలకొల్పడమేగాక, వివిధ ప్రాంతాలలో సమానస్థాయిని పరిశ్రమాభివృద్ధి జరిగేటట్లు చూడటంకూడా ప్రాథమికలక్ష్యంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేడిక్కడ విజయవాడ పారిశ్రామికనగర్ ప్రారంభోత్సవ సమయంలో అన్నారు

కీలక పరిశ్రమలు, 'భారీపరిశ్రమలు కొన్నిచోట్లనే కేంద్రీకరించబడకుండా కేంద్రం తీసుకచర్యలీసుకోవాలనీ, లైసెన్సింగ్ విధానంలో వికేంద్రీకరణ ప్రవేశపెట్టాలనీ శ్రీ కొండా లక్ష్మణ్ సూచించారు

కేంద్రమంత్రికి అధ్యక్షులు పదవి స్వాధీనంయిస్తూ శ్రీ కొండా లక్ష్మణ్ ఇంకా ఇలాఅన్నారు

"ఇనుము, ఉక్కు, భారీయంత్రాలు నౌకానిర్మాణం మొదలైన మూల పరిశ్రమలకు కేంద్రప్రభుత్వమే లైసెన్సులు యివ్వవచ్చు మిగిలిన పరిశ్రమలకు లైసెన్సులు యిచ్చే అధికారం ప్రాంతీయ, లేక రాష్ట్ర లైసెన్సింగ్ కమిటీలకు యివ్వాలి

గత ఏడు సంవత్సరాలుగా పరిశ్రమలకు యిచ్చిన లైసెన్సుల విధానం చూస్తే కొన్ని ప్రాంతాలలోనే ఎక్కువ పరిశ్రమల కేంద్రీకరణ జరిగినట్లు స్పష్టంగా కనపడుతుంది పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధిపొందిన ప్రాంతాలలోబాటు సమానంగా అభివృద్ధి పొందాలంటే భారీ, మధ్యరకం, లఘు పరిశ్రమలను అన్ని ప్రాంతాలకు సమానంగా విస్తరింపజేయాలి ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి, అవకాశాలనుబట్టి ఆయాప్రాంతాలలో పరిశ్రమలకు లైసెన్సులు యివ్వడానికి అధికారం యివ్వడమే దీనికి మార్గం ఈసూచనను కేంద్రప్రభుత్వం పరిశీలించాలి తృతీయ ప్రణాళిక ఆఖరుకు మనదేశంలో నూటికి 80 శాతంగల పేరకు యంత్రాలతయారీ పరిశ్రమలను నెలకొల్పుతోగలమనే అంటున్నారు ఈమాట నిజమైతే, ప్రస్తుతం మనకేకంలో పారిశ్రామికాభివృద్ధిలో రాష్ట్రాలమధ్య వ్యత్యాసాన్నపాం విషయాన్ని కేంద్రం గమనించి దానిని అరికట్టేటట్లు చూడాలి పారిశ్రామికంగా వెనుకబడివున్న రాష్ట్రాలు, చంటిబిడ్డలకు ఎటువంటిఅదనపురక్షణ కోయిస్తూ అటువంటి రక్షణ యివ్వాలి

ఉక్కు, ఇనుము సరఫరాలో అన్యాయం

ఆంధ్రప్రదేశ్‌లో చిన్నరకం లఘు పరిశ్రమల అభివృద్ధికికూడా ప్రధానమైన ఆటంకాలు రెండున్నాయి

(1) ఆంధ్రకు యిచ్చిన కోటాలు మేరకైనా ఇనుము, ఉక్కు సరఫరా కావడంలేదు (2) కొత్త పరిశ్రమల స్థాపనలో సాంకేతిక సలహాలు, సహాయకరమువ్యగల నిపుణులకొరతగా ఉన్నారు

ఇనుము ఉక్కు కోటాలు గత సంవత్సరం కొంత హెచ్చించినా ఆమేరకు సరఫరాలు కాకపోవడం వలన అసంతృప్తి ఏర్పడటమేకాక, కొత్తపరిశ్రమల స్థాపనకు పెద్దఆటంకంగా ఉంది

ముఖ్యంగా ఉక్కుకేటలు, ఉక్కు తీగ అసలే సరిపోవడంలేదు అందుచేత ఇటువంటి అత్యవసర సామగ్రుల సరఫరాకు, పరిశ్రమల అవసరాలు, ఉత్పత్తి ప్రమాణాల ప్రాతిపదికపైనగాక, వెనుకబడిన ప్రాంతాలకుఅధిక ప్రాధాన్యత యివ్వాలి ఇటువంటి చర్యలు కొన్ని తీసుకుంటేతప్ప పారిశ్రామిక నగరులలోని ఫ్యాక్టరీలు, బైటవున్న ఫ్యాక్టరీలుకూడా ఉత్పత్తి కుంటిపోతుంది

హైద్రాబాద్‌లో మిశ్రమ ఔషధాలఫ్యాక్టరీ, మరకాలి ఫ్యాక్టరీని స్థాపించడానికి, కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించడానికి కేంద్రం నిర్ణయించినందుకు కృతజ్ఞత"

చైనాలో వరదలు

అపుచేయడానికై వేలాది కార్యకర్తల తీవ్రకృషి

పెకింగ్, జూన్ 18

చైనాలోని ప్రధానమైన నదుల వలన సంభవించిన వరదల నెదుర్కొనేందుకు వేలాది కార్యకర్తలు దేశమంతటా తీవ్రంగా కృషి చేస్తున్నారని పెకింగ్ రేడియో యీ రోజు తెలియజేసింది

రేడియో యింకా యిలా తెలియజేసింది

మధ్య చైనాలోని యెల్లో హవాయ్, చైనా తీరాన్య భాగంలో నున్న లావా, సంగరీ నదుల ఆనకట్టల వద్ద ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోబడ్డాయి నీటిస్థాయి అపాయం నాంచిపోగుట్టులవరకు జాగ్రత్త వచ్చింది వెంటనే తగిన జాగ్రత్త చర్యలు తీసికోవలసిందిగాను, ప్రస్తుతం సంభవించిన విపత్తునుండి బయటపడేందుకుగాను కొత్తగా నిర్మించిన చిన్నతరహా రిజర్వాయర్లకు నీటిని నిల్వచేసే పనులకు రక్షణ కల్పించవలసిందిగాను, యీ పనుల్లో సహాయపడవలసిందిగాను ప్రజా కమ్యూన్లలోని సభ్యులను దేశ వ్యవసాయ మంత్రిత్వశాఖ అభ్యర్థించింది

హైద్రాబాద్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రణాళిక

శ్రీ నరోత్తమరెడ్డి వివరణ

హైద్రాబాద్, జూన్ 14

హైద్రాబాదు కార్పొరేషన్‌లో కాంగ్రెసుపార్టీ పదేళ్లుగా అధికార స్థానంలో వుండి సాగించిన కృషివల్లనే హైద్రాబాద్ కార్పొరేషన్ ఆదాయం నలభై అయిదు లక్షలనుండి మరోటి ఇరవైతొమ్మిది లక్షల రూపాయలకు పెరిగిందని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి నేడు కార్పొరేషన్ ఎన్నికల సందర్భంలో నగర కాంగ్రెస్ కమిటీ ఎన్నికల ప్రణాళిక పత్రికలవారికి విడుదలచేస్తూ అన్నారు

శ్రీ నరోత్తమరెడ్డి యింకా యిలా అన్నారు

"ఈ ఆదాయం", ఇంటిపన్నులను హెచ్చించడంద్వారానూ, కొన్ని పరోక్షపు పన్నుల విధించడంద్వారా పెరిగింది

ఇంటిపన్నుల పెంచటం ద్వారా ప్రజలపైన ఎక్కువ భారం పడిందని అనుకోము ఎందుకంటే, ఇంటిపన్నులు పెంచడంద్వారా వచ్చిన ఆదాయం కార్పొరేషన్ మొత్తం ఆదాయంలో 20 శాతం మాత్రమే పన్నుల బకాయిలు వసూళ్ళచేయడం వల్ల వైతేనేమి, ఇంతకు ముందు అసలే పన్నులు చెల్లించని నిజాంలాంటి వారి నుండి పన

రేడియో

గురువారం, జూన్ 16
శక 1882 జ్యేష్ఠ 26

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోహెర్జ్)

ఉదయము 6-30 సుప్రభాతము, ప్రసార విశేషాలు, భక్తి గీతము 6-40 భక్తిరంజని, 7-0 తె. వా., 7-15 నాదస్వరం 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం. వా., 8-15 హిం. వా. మధ్యాహ్నం 12-30 కార్మికులకు (హిం. రి), 1-0 తమకలకుంట సైదుల్ సాహెబ్ 1-30 లలితగీతం 1-50 తె. వా., సాయంత్రం 6-0 స్థానికప్రకటనలు 6-5 ప్రాం. వా., 6-15 గ్రామస్థులకు 7-0 తె. వా. 7-15 గ్రామస్థులకు 7 30 హైద్రాబాదు ఎ పరె, 7 45 రాగం, తానం, పల్లవి (మ రి), 8-30 రేడియో న్యూస్‌రీల్ (ఢి రి) 8-40 లలిత సంగీతం 9-0 ఆం వా 9-15 ఫిల్మ్‌సంగీతం, 9 30 జాతీయ నాటక శాస్త్రక్రమము (మ రి) 10-30 సమాప్తి

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం 6-30 సు ప్ర భాత్, 6-40 నామ సంకీర్తనం (ని రి), 7-0 తె. వా. 7-15 విజయభాడుకథలు, 7-45 సంగీత శిక్షణ 8-0 ఆం వా, 8-15 హిం వా, 8-30 హిందూస్థానీ శాస్త్రీయ సంగీత్, మధ్యాహ్నం 12-30 కార్మికులకు, 1-0 స్త్రీలకు (ఉర్దూ) 1-30 గత్, ఫజల్ 1-50 తె వా 2-0 శాస్త్రీయసంగీత్, 2-10 ఉ వా 2 30 వీణాపుత్ర, సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు 6 5 ప్రాం వా, 6-15 మరాఠీ శ్రోతలకు 7-0 తె వా, 7-15 కె ఎం బేగ్, 7-30 ప్రసంగము 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 (ఢి రి 8-40 విశాఖపట్నం సంగీతం 8 45 బాబూరావ్, 9-0 ఆం వా 9-15 ఉ వా 9 30 విజయవాడకథలు, 10-30 సమాప్తి

హైద్రాబాద్ - బి

42 02 మీ [7140 కిలోహెర్జ్]

ఉదయం 6-30 హైద్రాబాద్ ఎ పరె

80 86 మీ [9720 కిలోహెర్జ్]

మధ్యాహ్నం 12-30 హైద్రాబాద్ ఎ పరె 1-0 సి పరలక్ష్మి 1 30 హైద్రాబాద్ ఎ పరె, 2-0 సి పరలక్ష్మి

60 12 మీ [4990 కిలోహెర్జ్]

సాయంత్రం 6-0 హైద్రాబాద్ ఎ పరె, 6-15 గ్రామస్థులకు, 7-0 తె వా 7-15 గ్రామస్థులకు; 7-30 హైద్రాబాద్ ఎ పరె 9-0 ఆం వా, 9 15 పి సాంబశివం, 9-30 హైద్రాబాద్ ఎ పరె 10 30 సమాప్తి

బజారు ధరలు

విజయవాడ, జూన్ 14
(మధ్యాహ్నం గంట 1 వరకు)

బంగారం ధరలు

		రు	అ	పై
మేలిమి	తోలా	127	0	0
	మాస	126	4	0
	సవరణ	86	8	0
వెండి	100 తులములకు	211	8	0
	1 తులము	2	2	0

ధాన్యం ధరలు

		రు	అ	పై
24 నెంబరు		80	8	0
బంగారుపొన్నాను		28	8	0
32 నెంబరు		27	12	0
అప్పట్లు		27	4	0
కనుము		27	4	0

బియ్యం ధరలు

24 నెంబరు		78	0	0
బంగారుపొన్నాను		67	0	0
32 నెంబరు		65	0	0
అప్పట్లు	60-8-0	61	0	0
కనుము	60-8-0	61	0	0

అవరాల ధరలు

మినుములు 240 పౌ		48	8	0
కందులు	40/-	45	0	0
పల్లపెసలు [మోగాణి	46/-	47	0	0
పచ్చపెసలు 250	46/-	47	0	0
పచ్చపెసలు (మెట్టవి	50/-	52	0	0
,, (తేళాళి)	40/-	42	0	0
పెసరపప్పు (తుంగాలు)		86	0	0
ధనియాలు 25కుంచాలు		50	0	0
ఉలవలు	45-0-0	47	8	0
ఆముదాలు		49	0	0
మంచిజొన్న (ఉయ్యూరు)		138	2	8
కొబ్బరిపూత పట్టా		40	8	0
వెల్లుల్లి మణుగు		4 8 0	5	4 0
బెల్లం ,,		5 8 0	9	0 0
మిర్చి ,,		25 0 0	27	8 0
నీరుల్లి ,,		1 6 0	1	8 0
చింతపండు ,,		10-0-0	12	8 0
నువ్వులమూట ,,			85	0 0
వేరుశనగపప్పు 177 పౌ				
బ్రహ్మయ్యపేట		75	12	0
కోడాడ		76	12	0
వేరుశనగపప్పుమీద మణుగు		20	2	0
కేజీ 160 పౌనులు		26	0	0
కొబ్బరికాయలు 1000		170	0	0
నూనెలు 100		180	0	0
,, పొద్దు (మే)		116	0	0
తవుడు 2 వ పట్టు		14	0	0
తవుడు 3 వ పట్టు		16	0	0

స్వతంత్ర ఆఫ్రికా దేశాల సమావేశం

అడిస్ అబాబా, జూన్ 18

స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాల దీర్ఘకాల సమావేశం అడిస్ అబాబాలో జరుగుతుంది సమావేశాన్ని ఎథియోపియా రాజు లాంఛనంగా పూర్ణ పెంటుభవనంలో తన ఉపన్యాసంతో ప్రారంభిస్తారు

ఇరవై ఆఫ్రికా రాజ్యాల భూభాగాల నుండి నూరు మంది ప్రజలకు పైగా ప్రాతినిధ్యం వహించే అధికారులు, పరిశీలకులు పాల్గొనగలరని అందజేయబడింది ఇప్పటివరకు జరిగిన రాజకీయ ప్రదర్శన లన్నింటికన్న చాల పెద్ద ప్రదర్శన జరుగగలదని భావిస్తున్నారు

సమావేశంలో ఆఫ్రికా దేశాల రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంపీభావాన్ని పెంపొందించడం, ఆఫ్రికాను పూర్తిగా స్వతంత్రంగా పరిపాలించు శక్తులుగా చేయడం చర్చనీయాంశాలుగా వున్నాయని తెలుస్తున్నాయి

ఈ సమావేశం జూన్ 14 నుండి 25 వరకు జరుగుతుందనీ, అవసరమైతే యింకా పొడిగించ వచ్చునని భావింపబడుతూంది

కేరళ కమ్యూనిస్టు సమితి సమావేశం ప్రారంభం

త్రిచూర్, జూన్ 18

కేరళ కమ్యూనిస్టుసమితి సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది

మూడురోజులు జరిగే ఈ సమావేశానికి శ్రీ ఇ ఎం ఎస్ నంబూద్రిపాడ్, శ్రీ సి హెచ్ కనరాన్, శ్రీ కె టి జాకబ్‌లను అధ్యక్షవర్గంగా ఎన్నుకొన్నారు

కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కె దామోదరన్ అంతర్జాతీయ పరిస్థితిపై నివేదిక సమర్పించారు

పార్టీ ప్రతినిధి ఒకరు జాతీయ, అంతర్జాతీయ పరిస్థితిని సమితి చర్చిస్తుందని, కేరళ పరిస్థితిపై ఒక తీర్మానం ఆమోదిస్తుందని తెలియజేశారు

భోపాల్ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ జూలైలో ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 13

భోపాల్‌లో నెలకొల్పిన భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ జూలై పదవ తేదీ నుండి ఉత్పత్తి ప్రారంభిస్తుందని, భారీ విద్యుత్ పరికరాల కంపెనీ అధ్యక్షుడు శ్రీ మదుర్ నేడు ఆలిండియా రేడియోలో మాట్లాడుతూ చెప్పుకొచ్చారు

పశ్చిమ మలయాకు భారత నౌకా దళం

కౌలాలంపూర్, జూన్ 13

భారతీయ నౌకా దళ మొకటి జూన్ 16 19 తేదీల్లో పశ్చిమ మలయాకు గౌరవార్థం వెళ్ళనున్నది ఒక క్రూయిజరు, మరికొన్ని యుద్ధ నౌకలు ఈ దళంలో ఉంటాయి

ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్ష ఫలితాలు

హైద్రాబాద్, జూన్ 14

ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు నిర్వహించిన క్రింది పరీక్షల్లో కృతార్థులయిన విద్యార్థులు

యం ఎ (సోషియాలజీ) ప్రిలియస్ 384 85 86 నుండి 95 98 400 04 5 6 7 8 10 11 12

ఫైనల్ 68 69 70 75 80

తృతీయశ్రేణి 667 71 673 674 674 676 77 678 679

యం టెక్ (సిరామిక్) ప్రథమశ్రేణి 1 మీర్ అక్బర్ అలీ

2 సయ్యద్ సులాం సంబంధి

బి టెక్ 1 వ సంవత్సరం 1 నుండి 6 8 9 11 12 18 16 17 21 22 26 28 నుండి 30 వరకు 15 ఇంగ్లీషు కంపోజిషన్‌లో మాత్రం ఫెయిల్ 7 14 19 27 లెక్కలలో మాత్రం ఫెయిల్ 31 ఇంగ్లీషు కంపోజిషన్ ఫిజిక్స్‌లో ఫెయిల్

బి టెక్ 2 వ సంవత్సరం 32 నుండి 44 46 నుండి 48 50 నుండి 58 వరకు

60 లెక్కల్లో మ్యాథమెటిక్స్ పూర్తి చేశారు 45 49 ఇండస్ట్రియల్ ఎకానమిక్స్‌లో మాత్రం ఫెయిల్, 59 కెమిస్ట్రీలో మాత్రం ఫెయిల్

బి టెక్ మూడవసంవత్సరం 78 79 80 నుండి 87 89 90 91 94 98 101

బి టెక్ 4 వ సంవత్సరం ప్రథమశ్రేణి 121 తెయున్ని, 119 ఎ వేణుగోపాలరావు, 125 యస్ బాలిరెడ్డి 102 నుండి 105 వరకు 108 109 110 113 నుండి 118 వరకు 120 122 నుండి 124 వ కు 126 127

బొంబాయి బ్యాంకు దోపిడీదార్ల అరెస్టు

రాజకోట, జూన్ 18

గతవారం బొంబాయిలో జరిగిన జయపూర్ బ్యాంకు దోపిడీతో సంబంధమున్న అబ్దుల్ రహమాన్ అనే వ్యక్తిని వారంరోజులపాటు సౌరాష్ట్రంలో పదకి నేడుదయం సి ఐ డి పోలీసులు ఈపాలా రైల్వే స్టేషన్‌వద్ద పట్టుకొన్నారు

ఇటలీలో ఇనుప ప్రదర్శన

రోమ్, జూన్ 18

ఇటలీలోని బ్రిండిసి ప్రాంతంలో రాకెట్ ప్రయోగ స్థావరాలను నిర్మిస్తున్నారు వీటి నిర్మాణానికి వ్యతిరేకంగా అక్కడ కమ్యూనిస్టుపార్టీ పాయకర్తృత్వంక్రింద నిన్న ఆదివారంనాడు గొప్ప ప్రదర్శనం జరిగిందనీ, ఇటలీ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'యూనిటా' తెలిపింది

బ్రిండియాలో ఒక యుద్ధ విమాన కేంద్రం ఉన్నదనీ, అట్లాంటిక్ కూటమి తన పుర, అతివేగవంతమయిన యుద్ధ విమానాలను నడపడంలో వైమానికులకు తరిఫీదు నిర్వహణానికి ఆ స్థావరాన్ని ఉపయోగిస్తున్నారనీ యూనిటా తెలిపింది

యస్సియదాద్వీపంలో బయర్, మెండెరెస్‌లు

ఇస్తాంబుల్, జూన్ 18

జాతీయ ఐక్యతా సంఘం ప్రతినిధి ఒకరు మాజీ అధ్యక్షుడు సెలాల్ బయర్, మాజీ ప్రధాని అదనాన్ మెండెరెస్‌ఆ ఇస్తాంబుల్‌కు 11 మైళ్ల దూరంలో నున్న యస్సియదా ద్వీపంలో ఉన్నారని నేడు ప్రకటించారు

కొంతమంది మాజీ మంత్రివర్గ సభ్యులతో సహా 30 మంది మాత్రమే అంకారాలోని యుద్ధ కళాశాలలో ఉన్నారని తెలిపారు

అత్యధికుల్ని రక్షణ ఉంటుందనే ఉద్దేశంతో ద్వీపాంతరం తీసుకొని పోయారన్నారు

ఏర్పాట్లన్నీ పూర్తిగానే మాజీ అధికారులపై కోర్టులో విచారణ ప్రారంభమవుతుందన్నారు

కాంగో ప్రభుత్వ నిర్మాణంలో ప్రతిష్టంభన

లియోపాల్డ్‌విల్లి (బెల్జియన్ కాంగో), జూన్ 18

ప్రభుత్వ నిర్మాణం జరగకుండానే మొదటి కాంగో జాతీయ శాసనసభ ఈవారం సమావేశం కానున్నది

జాతీయ ప్రభుత్వ నిర్మాణంలో ఏర్పడినప్రతిష్టంభన ఇంతవరకు తొలగలేదు దేశానికి స్వాతంత్ర్య ప్రదానం మూడు వారాల్లో జరగబోతున్నదని కాని రెండు రాష్ట్రాలు కాంగో నుంచి విడివడడానికి చేస్తున్న ప్రయత్నాల మూలంగా పరిస్థితి ప్రమాదం వాటిల్లింది

ప్రభుత్వ నిర్మాణానికి ఒక శాసనసభ తప్పక బాడోవిన్‌రాజు ఎన్నుకుంటారని ప్రకటించబడింది

వడదెబ్బకు 46 గురి మరణం

లక్నో, జూన్ 18

గత మూడురోజుల్లోనూ లక్నో, అల్లాహాబాద్, కాన్పూర్, బెనారస్‌లలో పడగొట్టి మొత్తం 46 మంది చనిపోయారని యిక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి

ఈ నాలుగు పట్టణాలలో పడగొట్టి మొత్తం 90 మంది వ్యక్తులు ఆస్పత్రులలో చేరారని తెలిసింది ఈ పట్టణాలలో గత మూడురోజులుగా ఉష్ణోగ్రత 109 నుండి 113 డిగ్రీల వరకు వుంటోంది

చనిపోయిన వారిలో కాన్పూర్‌కు చెందినవారు 20 మంది, లక్నో 17, అల్లాహాబాద్ 8 బెనారస్ ఒకరు

వాతావరణ సమాచారాన్ని బట్టి చూస్తే, రేపుకూడా యింత ఉష్ణోగ్రత వుండేటట్లు వుంది

ఉప్పెన వచ్చి ముగ్గురి మరణం

కలకత్తా, జూన్ 14

దుర్గాపూర్ ఉక్కు కర్మాగార ప్రాంతంలో పెద్ద పెటున వర్షంతో, ఉప్పెన వచ్చిన ఫలితంగా ముగ్గురు వ్యక్తులు మరణించారు 15 మందికి గాయాలు తగిలాయి

కర్మాగార స్థలానికి ఆరు మైళ్ళ దూరంలో వున్న దుర్గాపూర్ పట్టణానికి ఉప్పెన తాకిడేమీ లేదని తెలుస్తోంది

డా॥ జగన్ రాజీనామా నిరాకరణకు గవర్నరు నిశ్చయం

జార్జిటౌన్, జూన్ 18

మెజారిటీ పార్టీ నాయకత్వానికి, వాణిజ్య పరిశ్రమల మంత్రి పదవికి డా॥ చెడ్డీ జగన్ యిచ్చిన రాజీనామాను బ్రిటిష్ గయానా గవర్నరు ఆమోదించగట్టు తెలుస్తోంది

ప్రస్తుతం అధికారంలోఉన్న తన పార్టీ తిరుగుబాటు 1961 లో జరగబోయే సాధారణ ఎన్నికలకోసం ప్రచారం సాగించడానికి వీలుగా డా॥ జగన్ రాజీనామా చేశారు

మంత్రివర్గంలోఉన్న డా॥ జగన్ పార్టీవారు ఐదుగురు మూకుమ్మడిగా రాజీనామాచేస్తేనే డా॥ జగన్ రాజీనామా ఆమోదించబడుతుందని ప్రభుత్వానికి సన్నిహితంగా ఉండే వర్గాలు చెప్పుకొన్నాయి

శ్రీమతి జైనున్నీస్సా గూల్ విడుదల

కేప్‌టౌన్, జూన్ 18

శ్రీమతి జైనున్నీస్సాగూల్‌ను ఆరువారాలపాటు నిర్బంధించిన తరువాత ఈరుధ్యనే విడుదల చేశారు నేడు - కేప్‌టౌన్ పురపాలకసంఘ సమావేశంలో ఆమె పాల్గొన్నారు

పురపాలక సంఘంలోని ఆరుగురు శ్వేతేతర సభ్యులలో ఆమె ఒకరు

మధ్యప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికివ్య తిరేకంగా కాంగ్రెసువారి ప్రదర్శన

రాయపూర్, జూన్ 18

మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ మాల్వీయ్ దేశ్‌లహరీని బిలాస్‌పూర్ స్టేషనులో దిగినప్పుడు బిలాస్‌పూర్ మండలి కాంగ్రెసు కమిటీ అధ్యక్షుని నాయకత్వాన కొంతమంది కాంగ్రెసువాదులు దేశ్‌లహరీకి వ్యతిరేక నినాదాలు ఇస్తూ నల్లజెండాల ప్రదర్శన గావించారు

స్టేషనులో దేశ్‌లహరీకు చెప్పుల దండతో స్వాగతం పలికిన ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు

శ్రీ దేశ్‌లహరీ కాంగ్రెసువాదుల సభలో మాట్లాడుతూ, కాంగ్రెసులోని తుక్కును కడిగివేసి, క్రమశిక్షణను నెలకొల్పడానికి తాను చేపట్టిన కార్యక్రమానికి కాడీ చర్యలబల్ల భంగంకలుగదన్నారు

కాంగ్రెసుకమిటీ ఎన్నికలలో ఓడిపోయిన మునాలీ ఈ ప్రదర్శనలను ప్రేరేపించాయని బిలాస్‌పూర్ జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు అనుభవంలో ఆరోపించారు

మడగాస్కర్ స్వాతంత్ర్యం

జూన్ 26 న అధికార పూర్వకంగా ప్రకటించాలని నిర్ణయం

మడగాస్కర్, జూన్ 18

తమ దేశ స్వాతంత్ర్యాన్ని జూన్ 26 వ తేదీన అధికార పూర్వకంగా ప్రకటించాలనీ, స్వాతంత్ర్య దినాన్ని జూలై 30 వ తేదీన జరపాలనీ మడగాస్కర్ ప్రభుత్వం నేడిక్కడ నిర్ణయం చేసింది

ఆ తర్వాత విశ్వరాజ్య సమితిలో సభ్యత్వానికి మడగాస్కర్ దరఖాస్తు పెట్టడం జరుగుతుంది దాని ఫలితంగా సెప్టెంబరు- అక్టోబరులో జరిగే సమితి సమావేశంలో పాల్గొనడానికి వీలుంటుంది

మడగాస్కర్ ఫ్రెంచి ఆఫ్రికా సమాజంలో భాగంగా వుంటూనే, మడగాస్కర్ అధికారాలను అప్పగించే ఫ్రాన్సు — మడగాస్కర్ ఒకటిగనుకూడా యీ సమావేశంలో ఆమోదించారా, లేదు మడగాస్కర్ శాసనసభ, సెనేట్లు యీ ఒడంబడికను ధృవపరుస్తాయి

ద్వీముఖ పన్ను పడకుండా భారత, జపాన్ దేశాల మధ్య ఒప్పందం

టోకియో, జూన్ 18

భారతదేశంలో పరిశ్రమలలో పెట్టుబడిపెట్టే జపాన్ పరిశ్రమలు జపాన్‌లో తాము పన్నుల చెల్లించవలసిరాకుండా వీలు కల్గితే ఒప్పందాన్ని ధృవపరుస్తూ ఉభయదేశాల ప్రభుత్వాల ప్రతినిధులు అధికార పత్రాలు యిచ్చి పుచ్చుకున్నారు గత సంవత్సరం ఢిల్లీలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి

పంజాబు విభజన దేశప్రయోజనాలకు విరుద్ధమని శ్రీ కృష్ణమీనన్

జలంధర్, జూన్ 18

పంజాబు విభజన దేశబృహత్తర ప్రయోజనాలకు విరుద్ధమని భారత రక్షణమంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ నేడిక్కడ అన్నారు

ఇక్కడ టౌన్‌హాల్‌లో జరిగిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మీనన్ వైభవంగా అన్నారు

ప్రత్యేక పంజాబీ రాష్ట్రం కోసం ఆందోళన చారిత్రకంగా మారితే, దేశప్రయోజనాలదృష్ట్యా చూసినా విరుద్ధమైనదన్నారు

"పంజాబు పరిపాలనా రాష్ట్రం అంటు దేశమున పరిస్థితి ప్రమాదకరంగా వుండటంవల్ల ఇటువంటి ఉద్యమాలు తగవు.

"స్వతంత్ర భారతదేశంలో అందోళనలకు చోటులేదు మార్పులు తీసుకురావడంకోసం ఎవరికివారు చట్టాన్ని తమచేతుల్లోకి తీసుకోవడానికి ప్రయత్నించడం చాల తప్పు

మీరాట్ నగరపు ఒక ఎరువుల ఫ్యాక్టరీని రాష్ట్రప్రభుత్వం కట్టడానికి అలా చిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ బి డి జెట్టి తెలియజేశారు

హైద్రాబాదు కార్పొరేషన్ ఎన్నికలు

పోలింగు స్టేషన్ల ఏర్పాటులో అధికారుల పక్షపాతం

హైద్రాబాద్, జూన్ 18

హైద్రాబాద్ కార్పొరేషన్ ఎన్నికలకై పోలింగుస్టేషన్లు ఏర్పాటుచేసిన పద్ధతి చాలా లోపభూయిష్టంగానూ, కాంగ్రెసు పార్టీకి అనుకూలంగానూ వున్నదని విమర్శిస్తూ హైద్రాబాదు నగర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ కె రాజ్ మహేంద్ర ఒక ప్రకటన చేశారు

శ్రీ మహేంద్ర తమ ప్రకటనలో ఇలా అన్నారు

"అనేక పోట్లలో పోలింగు స్టేషన్లు ఏర్పాటుచేసిన వైనం కాంగ్రెసు అభ్యర్థులకు అనుకూలంగా ఉండడమే కాక ఓటర్లకు ఇబ్బంది కలుగచేస్తున్నది

ఉదాహరణకు, దూద్‌బౌలీ నియోజక వర్గంలో ఒక పోలింగు స్టేషన్ వీరపుత్రసంఘ హాలులో ఏర్పాటు చేశారు ఈ సంఘానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కాశీరాం అభ్యర్థుడు దోమలగుడా నియోజక వర్గంలోని జవహర్ నగర్ లేబరు కాలనీలోని సుమారు మంది ఓటర్లు ఓటు వేయాలంటే, రెండు మైళ్ళ దూరంలో వున్న దోమలగుడా పోలింగు కేంద్రానికి వెళ్లవలసి వుంటుంది ప్రతిపక్ష అభ్యర్థికి ఓటువేస్తారని అనుమానం తోచిన ఓటర్లకే ఇలాంటి ఇబ్బంది కలిగిస్తుండడం గమనార్హం

ఇట్టి బజారు పోలింగు స్టేషనుకు స్థలం నిర్ణయించినపద్ధతి మరీవిచిత్రంగా వుంది మీర్ జుమ్లా చెరువు ప్రాంతంలో ప్రజలు ఓటు వేయడానికి పోవాలంటే సుల్తాన్ షాహీదాటి, గాలిపురం వంతెన పల వున్న టెంపరెన్స్ హాలుదగ్గర పోవలసి వుంది అంటే మధ్యమాడు పోలింగు స్టేషన్లు దాటి రెండుమైళ్ళు నడచి వెళ్ళాలి

దీన్నిబట్టి రిటర్నింగు ఆఫీసర్లు మెజారిటీ పార్టీవారు చెప్పిన ప్రకారమే ఈ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు కనిపిస్తున్నది ఇలాంటి అవకతవకలను అధికారులదృష్టికితెస్తే తాము ఏమీ చేయలేమనీ, మార్చివేయడానికి ఏవో న్యాయశాస్త్ర నిబంధనలు ఆటంకంగా వున్నట్టుగానూ మాట్లాడుతారు

అసలు నియోజక వర్గాల విభజనలోనే కాంగ్రెసుపార్టీకి అనుకూలంగా వుండేవిధంగా అధికారులు వ్యవహరించారు కాంగ్రెసు గట్టెంచుకు అవకాశముండే నియోజకవర్గం చిన్నదిగానూ, అందులో ఓటర్లసంఖ్య వాల్పులకు పెంచడని విధంగానూ నిర్ణయించారు అదేసమయంలో ఏయేనియోజకవర్గాలలోనే ప్రతిపక్షాలకు బలమైన కేంద్రాలని వారికి తోచిందో ఆ నియోజక వర్గాలలో ఏడువేల ఓటర్లుండేటట్లు వాటిని విభజించారు

ఇప్పుడైనా మించిపోయిందిలేదు అధికారులు నిష్పక్షపాతంగా, న్యాయముగా ఎన్నికలు జరపాలంటే, వారు యిప్పటికైనా వివిధ అభ్యర్థులతోనో, లేక వారి ప్రతినిధులతోనో కలిసి పోలింగు స్టేషన్లు పరిశీలించి ఓటర్లకు ఇబ్బంది కలుగనివిధంగా, వాటిని ఏర్పాటు చేయవచ్చు

సోవియట్ వైఖరిలో ముఖ్యమైన మార్పు

కొత్త నిరస్త్రీకరణ పథకంపై ఫ్రాన్సు ప్రతినిధి వ్యాఖ్య

జెనీవా, జూన్ 18

నిరాయుధీకరణపై సోవియట్ ప్రభుత్వం కొత్తగా చేసిన ప్రతిపాదనల్లో ముఖ్యమైనమార్పు కనిపిస్తున్నదని ఇక్కడ జరుగుతున్న పదిదేశాల నిరాయుధీకరణ సమావేశంలో ప్రసంగిస్తూ ఫ్రాన్స్ ప్రతినిధి జాల్స్ మాన్ చెప్పారు

"పశ్చిమరాజ్యాల ఐక్యతను భగ్నపరచాలనే దుర్బుద్ధితో రష్యా యీపథకాన్ని రూపొందించినట్లు నేను భావించడంలేదు

"అయితే సంపూర్ణ, సమగ్ర నిరాయుధీకరణ అమలు పరచాలంటే ఒక కాలనిర్ణయంచేసే సమయం ఇకనా ఆసన్నం కాలేదనే నా అభిప్రాయం

"కాని ఈ సోవియట్ ప్రతిపాదనల్లో ఫ్రాన్సు చేసిన సూచనలు కూడా కొన్ని పాటుపరచడం జరిగింది

"ఇప్పుడిక యీ సోవియట్ ప్రతిపాదనలకు కొన్ని సవరణలు సూచించడానికి అవకాశ ముంటుందనే ఆశిస్తున్నాను" అని జాల్స్ మాన్ అన్నారు

బల్గేరియా ప్రతినిధి మాట్లాడుతూ, దేశాలకు చెందిన సైనిక స్థావరాల వినిమయంలో సోషలిస్టుదేశాలు అభ్యంతరం చెప్పడంతోనల ప్రాముఖ్యాన్ని నొక్కి చెప్పారు ఈసందర్భంలో తూర్పు ధృవప్రాంతంనుండి అభ్యంతరా ప్రాంతం వరకు తలెత్తుతున్న ఉమ్మడి మిలిటరీ తత్వాయోక్కు ప్రమాదాన్ని గుర్తించాడు

నార్వే ప్రతినిధి కేనిడ్ ఓరమ్సు డీగోర్ మాట్లాడుతూ నిరాయుధీకరణపై ఇక్కడ జరిగే ఒప్పందం మిగతా ప్రపంచానికంతకూ వర్తింపజేసే సమస్యమీద, ఆ ఒప్పందాన్ని వివిధ దేశాలు ధృవ పరచిన అనంతరం ఆ విధానంమీద ఆలు ప్రశ్నలు వేశారు

రష్యా ప్రతినిధి ప్రసంగం

ఈ సమావేశం చివరిలో సోవియట్ ప్రతినిధి పాలేయుక్ జోరిన్ మాట్లాడుతూ, ఫ్రాన్సు ప్రతినిధి తన ప్రసంగంలో సోవియట్ ప్రతిపాదనలన్నింటిమీద ఒక సమగ్రమైన అభిప్రాయాన్ని వెల్లడించవలసిన విచారం తెలిపారు

ఆ తర్వాత జోరిన్ అమెరికా ప్రతినిధివైపుకు తిరిగి తాను ఇవివరలో అణ్వస్త్రాలను పోసుకుపోయే వాహనాలను, విదేశాలలోని సైనిక స్థావరాలకు సంబంధించి రెండు ప్రశ్నలు వేశానన్నారు పూర్వపు సోవియట్ పథకంలో స్థానంప్రకారం ఆయుధాలలో నిరస్త్రీకరణకు ప్రాధాన్యత మీయడం జరిగిందనీ, ఇప్పుడీ కొత్తపథకంలో అణ్వస్త్రాలలో నిరాయుధీకరణకు ప్రాముఖ్యత ఎక్కువగా జరుగుతున్నదనీ తెలిపారు

వాలెయుక్ జోరిన్ 15 ని ముపాలపాటు మాట్లాడిన అనంతరం సమావేశం రేటికి ముగిసింది

మెట్రిక్ భారమానం

ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని జిల్లాలలో అమలు

హైద్రాబాదు, జూన్ 18

ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, గుంటూరు, కృష్ణా, కర్నూలు, నిజామాబాదు, వరంగల్, హైద్రాబాదు జిల్లాలలోనూ, నల్గొండ పరిషత్ మల్లో మెట్రిక్ భారమానం ప్రవేశపెడుతున్నారు

ఈ పద్ధతి ప్రవేశపెడుతున్నట్లు 1958 లో ప్రభుత్వం నోటీసు ఇచ్చింది ఈ వ్యవధిని పొడిగించ కూడదని ప్రభుత్వం నిర్ణయించింది

కాబట్టి వ్యాపారస్తులంతా మెట్రిక్ తూకం రాళ్ళను కొనుక్కోవలసిందిగా ప్రభుత్వం ముందుగానే హెచ్చరిక చేస్తూ నేడొక ప్రకటన చేసింది

భిలాయ్ కర్మాగారంలో 6 లక్షల టన్నుల దుక్క ఇనుము ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 13

భిలాయ్ ఉక్కు కర్మాగారంలో దుక్క ఇనుము ఉత్పత్తి నేటి తో 6 లక్షల టన్నులకు చేరుకున్నట్లు అధికార పూర్వకంగా ప్రకటించబడింది

ఇక్కడకు అందిన వార్తను బట్టి 4 లక్షల 52 వేల టన్నుల దుక్క ఇనుమును వాడకం దాగక రవాణా చేశారు జపాన్, పాకిస్తాన్, బ్రిటను దేశాలకు 45 వేల టన్నులు ఎగుమతి చేసారు

కృశ్చేవ్ శుభాకాంక్షలు

ఆఫ్రికారాజ్యాల సభకు

మాస్కో, జూన్ 18

జూన్ 14 వ తేదీన ప్రారంభం కానున్న స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాల సమావేశాన్ని అభినందిస్తూ రష్యాప్రధాని శ్రీ నికిటాకృశ్చేవ్ ఒక సందేశాన్ని పంపారని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' ఈరాత్రి ప్రకటించింది ఆ సందేశంలో రెండు వుంది

"ఆఫ్రికా రాజ్యాలు తమ ప్రజల అభివృద్ధికొరకూ, ప్రపంచ శాంతి, సుస్థితికొరకూ గావించే కృషి జయప్రదంకావాలి

రష్యాలో పట్టుబడ్డ పైలట్‌ను దర్శించ డానికి తండ్రికి అనుమతి

వాషింగ్టన్, జూన్ 18

రష్యాచే కూల్చివేయబడిన అమెరికా గూఢచారి విమానంలోని పైలట్ ఫ్రాన్సిస్ పవర్స్‌ను చూడ్డానికి అతని తండ్రి ఆలివర్ పవర్స్‌కి అమెరికా ప్రభుత్వం అనుమతినిచ్చింది

సోవియట్ నుండి వచ్చిన వార్తలను బట్టి ఆలివర్ పవర్స్‌కి తన కుమారుణ్ణి దర్శించేందుకు వెంటనే అనుమతి నివ్వడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది

గతవారం రష్యా ప్రధాని కృశ్చేవ్ ఆలివర్ పవర్స్‌కు పంపిన సందేశంలో పవర్స్ తన కుమారుణ్ణి సందర్శించడంలో తాను సాయపడగలనని కృశ్చేవ్ తెలియజేసినట్లు వివరించబడింది

ఆలివర్ పవర్స్ వచ్చే ఆగస్టునెలలో రష్యాలోని తన కుమారుణ్ని సందర్శించ వచ్చునని తెలియజేశారు.

హైద్రాబాదులో విద్యార్థులకు బస్సు సౌకర్యాలు

హైద్రాబాదు, జూన్ 13

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు నూరుశాతంప్రకారం బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశారు ఇక నుండి రోజూ పాంపల్లిమరడి 50 ఎ పరబకు బస్సు, సికిందరాబాదు 50 బి, 50 సి, వరకు బస్సు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణ వద్దకు నడుస్తాయి విద్యార్థులకు బస్సుపాస్ రేట్లకు బస్సు ప్యాసు లిస్తారు

లేఖలు

కాలేజీల్లో ప్రవేశానికి దరఖాస్తు గడువు పెంచాలి

ఆర్యా,

పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు కాని, పక్కన విద్యార్థులుకాని తమ భవిష్యత్కార్యక్రమం కొనసాగించుకోటానికి పరీక్షా ఫలితాలు, ప్రొవిజనల్ సర్టిఫికెట్లు, మార్కులు, స్కూలు ఫైనలో రిజిస్ట్రేషన్, ట్రాన్సఫర్ సర్టిఫికెట్లు, కాండక్ట్ సర్టిఫికెట్లు, ఉద్యోగాలకు వెళ్ళాలంటే యింకా ఎన్నో సర

అర్జెంటైనా తిరుగుబాటు అణచివేత

ఈ తిరుగుబాటు ప్రారంభమయిన కొద్దిసేపట్లోనే ప్రభుత్వం దానిని అణచివేసింది తిరుగుబాటుదారులు కేంద్ర యుయిన పాన్ లాయాని ప్రభుత్వసేనలు తిరిగి ఆక్రమించుకొని, అక్కడి రేడియో కేంద్రంనుండే ఆ విషయాన్ని ప్రసారం చేశాయి

అంతకుముందే నౌకాసైనిక దళాలనూ, ఇతర సైనికులనూ తిరుగుబాటుదారులపై ఎదురుదెబ్బ తీయడానికి నౌకాశాఖ మంత్రి సమాయత్త పరిచాడు

విమానశాఖ మంత్రికూడా తనపట్ల పూర్తి విధేయతను తెలిపారని అర్జెంటైనా అధ్యక్షుడు ఫ్రాన్ సిడి ప్రకటించాడు

వాయవ్య రాష్ట్రాల్లోని సైన్యాలన్నీ తిరుగుబాటులో చేరాయని అంతకుముందు తిరుగుబాటుదారులు ప్రకటించారు కాని, ఆ సేనలన్నీ ప్రభుత్వానికి విధేయంగానే ఉన్నాయని సైనికశాఖ కార్యదర్శి ఒక ప్రకటన చేశాడు

తిరుగుబాటు దారులు, తాము ఏర్పాటుచేసిన కొత్త అర్జెంటైనా మంత్రి వర్గ సభ్యుల పేరులనుకూడా ఒక దళపతి పాన్ లూయి రేడియోలో ప్రకటించారు తిరుగుబాటు వాయవ్యయిన జనరల్ గిరియో వెన్నోని జాతీయ రక్షణశాఖను తీసుకున్నాడు

పాన్ లాయి రాష్ట్రంలో తిరుగుబాటు ప్రారంభమయిందన్న వార్త వెలువడగానే దేశంలోని యితర ప్రాంతాలన్నిటినుండి సైనిక సిబ్బంది, ప్రభుత్వోద్యోగులు కొత్త ప్రభుత్వం పట్ల తమ విధేయతను తెలుపుతూ సందేశాలు పంపారు ఇతర ప్రాంతాలన్నిటా పరిస్థితి మామూలుగానే ఉన్న దనికూడా వార్తలు వచ్చాయి

అధ్యక్షులు ఫ్రాండెజ్ ఒకప్రతిపక్ష నాయకుడు పాన్ లాయితిరుగుబాటులో రెండు మూడు వందలమందికంటే పాల్గొలేదన్నారు

ఉదయం ఆరుగంటలతోగా లొంగిపోవలసిందని ప్రభుత్వసేనలు, తిరుగుబాటుదారులకు వ్యవధినిచ్చి ఆతరువాత దెబ్బతీశామని తెలుస్తూంది

వాయవ్యాన సేనాధిపతిగా ఉండిన జనరల్ గోమెజ్ ని ఆ పదవినుండి తొలగించి అరెస్టుచేశారు అతనిస్థానంలో జనరల్ సెనిలియోను సేనాధిపతిగా నియమించారు తిరుగుబాటులో పాల్గొన్న సైనిక సిబ్బందిపై సైనిక న్యాయస్థానాల్లో విచారణ జరుపుతారని ప్రభుత్వ ప్రకటనలో తెలిపారు

శాంతి శక్తులకు రష్యా సారథ్యం

క్యూబా నాయకుని ఎత్తుగడ

మాస్కో, జూన్ 18

ప్రస్తుతం సోవియట్ సందర్శిస్తున్న క్యూబా ప్రభుత్వ ఆర్థిక ప్రతినిధివర్గం నాయకుడు అంటోనియో డెమెనిజ్ ఒక పత్రికలో వ్యాసం వ్రాస్తూ ప్రపంచ శాంతిని నేయి కళ్ళతో కాపాడుతున్న సోవియట్ యూనియన్ నాయకత్వాన గల మహా శాంతి శక్తుల శిబిరానికి క్యూబా అండదండ ఉంటుందని చెప్పాడు

హైద్రాబాదు దరవరలు

(భారత్ గ్రెయిన్ ట్రేడింగ్ కంపెనీ, ఉస్మాన్ గంజ్) ఫోన్ 4451

హైద్రాబాద్, జూన్ 14

(వల్లా 120 సేర్లు)

	రు న	రు న
సెం 24 బియ్యం	70-00	74 00
వంకసన్నాలు	70-00	74-00
అక్కుర్లు మొదటి రకం	63-00	65 00
కరంగల్లు 1వ రకం)	76-00	77 00
కరంగలు 2వ రకం	74-00	75-00
కొడ్డుబియ్యం(కొత్తది)	58-00	60-50
19 సెం బియ్యం	62 00	65-10
జాజాకురంబియ్యం	64-00	66-00
పాలఅక్కుర్లబియ్యం	63 00	65-00
తెల్ల జొన్నలు	50 00	52-25
పట్టి జొన్నలు	44 00	46-00
పసుపు	100-00	107-00
కందులు పెద్దవి	52-00	
కందులు చిన్నవి	45-00	75-00
పెసలు	48-50	57-00
పెసరబు	45-00	46-00
శెనగలు	63-00	
మిర్చి	245-00	280-00
చింతపండు	100-00	120-00
ఉల్లిగడ్డలు	11-00	13-25
గోధుమల బస్సీ	75-00	77-00
గోధుమల కుర్వతి	80-00	83 00
తుమరుపులు	61 00	62-50
నువ్వులు (తెల్లవి)	181-00	189 00
కందిపప్పు పెద్దది	75 00	77-00
కందిపప్పు చిన్నది	64-00	68-00
పెసరపప్పు	72 00	
మినపప్పు	72-00	
బంకపిండి	50 00	
అల్లం	10-00	12-00
ఎల్లిగడ్డలు	5 50	7-00
పలుపుసూపె	19 62	
ఆలుగడ్డలు	8-00	

ప్రాథమికోపాధ్యాయులకు ఒకే రకమయిన వేతనాలు

దేశమంతటా ఉండాలని అఖిల భారత సమాఖ్యా కార్యవర్గ తీర్మానం

కటక్, జూన్ 12

గత మార్చి నెలలో భారత ప్రభుత్వానికి అందజేసిన మెమొరాండంలో తెలిపిన కోర్కెల ప్రణాళికను అమలు జరిపించేందుకు ఢిల్లీలో ఆగస్టు 7వ తేదీన ఒక ప్రత్యేక మహాసభ జరిపి నిర్ణయాలు చేయాలని అఖిల భారత ప్రాథమికోపాధ్యాయుల సమాఖ్య కార్యవర్గం గత గురువారం నాడు ఇక్కడ సమావేశమై నిర్ణయించింది

దేశంలోగల ప్రాథమికోపాధ్యాయుల స్థితిగతులను పూర్తిగా పరిశీలించాలని ఈ కోర్కెల ప్రణాళిక కోరుతూంది ఇందులో భారత దేశంలోగల ప్రాథమికోపాధ్యాయులందరికీ ఒకే రకమైన వేతనాలుండాలని, అలాగే దేశమంతటా ప్రాథమిక విద్యకు ఒకే రకమైన సిలబస్ వుండాలనీ, సెలవు నిబంధనలు, ఉద్యోగానికి ప్రావిడెంటు ఫండు, గ్రాట్యూయిటీకి సంబంధించిన నిబంధనలు ఒకే రకంగావుండాలనీ మూడు కోర్కెలున్నాయి

ఈ విషయాలను విశేషరూపేణ యీ సమాఖ్య కార్యదర్శి శ్రీ జగదేశ్ మిశ్ర వెల్లడించారు జరుగబోయే మహాసభలో తృతీయ ప్రణాళికా కాలంలో నిర్బంధోచిత ప్రాథమికవిద్యను ప్రవేశపెట్టాలని ప్రభుత్వంచేసే పనిలో ఉపాధ్యాయులుకూడ ఎంతవరకు సహకరించి సహాయపడగలరో కూడ పరిశీలిస్తామన్నారు

కేంద్ర విద్యామంత్రి డాక్టరు శ్రీమాలికి యీ మెమొరాండం సమర్పించినపుడు ఉపాధ్యాయుల కోర్కెలపట్ల వారు సానుభూతి చూపారనీ కాని విద్య అనేది రాష్ట్రాలకు సంబంధించిన విషయం కాబట్టి తమ నిస్సహాయతను వెల్లడించారనీ శ్రీ మిశ్రా చెప్పారు

కేంద్ర విద్యామంత్రి యిచ్చిన సమాధానాన్ని సమాఖ్య కార్యవర్గం చర్చించి, దేశంలో గల అన్నిరాష్ట్రాల శాఖలు జూలై 11వ తేదీన సభలు జరుపుకొని ఊరేగింపులు ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు 15 లక్షల ప్రాథమికోపాధ్యాయుల తరఫున ప్రధాని నెహ్రూకు ఒక మెమొరాండం సమర్పించాలని ప్రణాళికా సంఘానికి తమ పరిస్థితులను గురించి వివరించాలని కూడ నిర్ణయించామన్నారు

మోటారు, రేడియో ఇంజనీరింగులో శిక్షణ

పరిశ్రమలమంత్రి వివరణ

[విశాలాంధ్ర విశేషము]

హైద్రాబాద్, జూన్ 18

ఆంధ్ర ప్రదేశ్ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అయన బృందంవారు మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు మొదలైన పారిశ్రామిక కేంద్రాలలో 15 రోజులపాటు పర్యటించి తిరిగి రాజధానిచేరారు ఈ ప్రాంతాలలో లఘుపరిశ్రమల అభివృద్ధి చూసి తాము ఎంతో ముగ్ధులమయ్యామన్నారు

పెద్ద పరిశ్రమలకు కావలసిన కొన్ని విడిభాగాలు, పరికరాలూ లఘు పరిశ్రమలలో తయారు చేస్తూండటం చాలా ముఖ్యమైన విషయమనీ, ఈ లఘు పరిశ్రమలను స్వతంత్రంగా కాని, ఆ తూ పెద్ద పరిశ్రమలకు అనుబంధంగా గాని నెలకొల్పుతున్నారనీ మంత్రి తెలియజేశారు ఇంకా యిలా అన్నారు

"కార్మికులకు సంబంధించినంత వరకు కొన్ని చట్టనిబంధనలను ఈ లఘు పరిశ్రమల విషయంలో సడలించారు అందువలన కార్మికులకు జరిగిన నష్టం ఏమీలేదు

పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లం దరిని వచ్చేనెల మొదటి వారంలో సమావేశ పరచి ఈ పర్యటన అనుభవాల నన్నింటిని చర్చిస్తాం

మోటారు ఇంజనీరింగ్, రేడియో ఎలక్ట్రానిక్స్‌లలో స్వల్పకాల శిక్షణ యివ్వడానికి ఒక పథకాన్ని తయారుచేస్తున్నాము శిక్షణగురించి వివరాలు తెలుసుకోడానికి పరిశ్రమల శాఖలోని ఒక ఉద్యోగిని పంపుతున్నాము ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ జి డి నాయుడు తమకు సహాయం చేస్తానని వాగ్దానం చేశారు ఇటువంటి శిక్షణా సంస్థకు రు 4 లక్షలు అవుతుంది"

మధుర సమీపంలో మంబాలారిపద్ద సాయుధులైన ఇద్దరు వ్యక్తులు మన భోజనార్థం తెస్తున్న వారిపద్ద నగలు, 10 వేల రూపాయలను దోచారు

1960-61 లో పంచదార చెరకు ధర

ఫ్యాక్టరీవద్ద 1 రూపాయి 64 నయాపైసలు

హైద్రాబాద్, జూన్ 18

పంచదార చెరకు కనీస ధర 1960-61లో ఫ్యాక్టరీవద్ద 1రూపాయి 64 నయాపైసలుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది ఫ్యాక్టరీవద్దగాక, రైలు, రోడ్డుమార్గాలగల ఏరియాలోని కేంద్రంవద్దనైతే అయితే ఒక రూపాయి 50 నయాపైసలు మాత్రమే చెల్లించవచ్చు అయితే రవాణా ఖర్చుల ఇతరఖర్చుల నిమిత్తం ఉచితమైన రిబేటు యిస్తారు

కిచిడీ సాంబ చిల్లర ధర

హైద్రాబాద్, జూన్ 18

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో విడువల చేసిన కిచిడీ సాంబ నిమ్యం చిల్లర ధర రేపు 60 నయాపైసలు, లేదా మణుగు 28 రూపాయల 75 నయాపైసలుగా ప్రభుత్వం నిర్ణయించింది

విజయవాడలో జ్యోతి నర్సింగ్‌హోం

విజయవాడ, జూన్ 18

ఇక్కడ మూల్యారావుపేటలోని రామచంద్రరావు రోడ్డులో డాక్టరు శ్రీమతి యార్లగడ్డ సీతారత్నం ఎం బి బి ఎస్ డి జి ఓ, గారు కొత్తగా ఏర్పరచిన జ్యోతి నర్సింగ్ హోంకు నేటి సాయంత్రం డాక్టరు శ్రీమతి సత్యభామారెడ్డి బి ఎ, యం డి, డి జి ఓ ప్రారంభోత్సవం చేశారు

ఆర్డినెన్సు జారీ చెయ్యండి

జాళి కార్మికుల వేతనాలబోర్డు సిఫార్సులపై ఐ. యన్ టి యు సి విజ్ఞప్తి

కోయంబత్తూరు, జూన్ 12

జాళి కార్మికుల వేతనాలను అమలు జరిపించడానికి కేంద్ర ప్రభుత్వం త్వరలో ఆర్డినెన్సు జారీ చేయాలని కోరుతూ భారతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గం నిన్న రాత్రి ఇక్కడ సమావేశమై తీర్మానించింది

కార్మిక మంత్రి శ్రీ సంజీవ పంపించిన తంతిపైన, నిజానికి టియుసి ఉపాధ్యక్షుడు శ్రీ భామానుజం, జాళి కార్మికుల సమ్మెను ఉపసంహరించుకొన్న విషయం పాఠకులకు విదితమే

కాకినాడతో పాటు మరో మూడు పాడి పరిశ్రమ కేంద్రాలు

విజయవాడ, జూన్ 12

విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ పాలవర్తక సంఘ వార్షికోత్సవానికి ఆంధ్రప్రదేశ్ పశుసంక్షేమ శాఖామంత్రి శ్రీ పళ్ళంరాజుగారు అధ్యక్షత వహిస్తూ కాకినాడతోపాటు మరో మూడు పాడి పరిశ్రమ కేంద్రాలను తాడేపల్లిగూడెం, వరంగల్, కడప జిల్లా అంతపురం పట్టణాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు.

పాలపరిశ్రమ కేంద్రాలను ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించడానికిగల కారణాలను వివరిస్తూ మంత్రిగారిలా తెలియజేశారు పాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌కు చాలా శక్తివంతమైన వనరులున్నాయి అమ్మకపు పన్నుల సంఖ్యను బట్టి చూస్తే సంవత్సరానికి మూడు కోట్ల విలువగల సొమ్ము రాష్ట్రంనుండి ఎగుమతి అవుతోంది

పాల అమ్మకపుదారుల నుద్దేశించి మాట్లాడుతూ పాల పరిశ్రమ నెలకొల్పిన కారణంగా ప్రస్తుతమున్న పాల అమ్మకం పడిపోదని మంత్రి హామీ యిచ్చారు విజయవాడ, హైదరాబాదు నగరాలకు సరఫరా చేసుగా మిగిలిన పాలనే పాలపొడిగా మార్చుతారన్నారు

మంత్రి ఇంకా యిలా అన్నారు డబ్బు కొరకై రాయలసీమనుండి కాదు ఉత్పత్తిచేసే పాలు, సెమ్మెపూర్తిగా పట్టణాలలో అమ్మబడుతూంది ఈ పద్ధతి పరిశీలించుకోయాలి పాలు పెరిగిన జనాభాగల పట్టణాలలో పాడి కేంద్రాలను స్థాపించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. అందుకు కేంద్రప్రభుత్వామోదంగూడా లభించింది ఒక్కొక్క పరిశ్రమకు దాదాపు ఆరు లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా

విజయవాడలో స్థాపించబోయే పాలపొడి పరిశ్రమలో పాలపొడి వర్తక సంఘ ప్రతినిధులను పాలు కొనే ఏజంట్లుగా యేర్పరచాలని ప్రభుత్వాన్ని మహాసభ కోరింది

ఐక్యవ్యతిరేకప్రదర్శనల్ని మానడానికి జపాన్ సోషలిస్ట్ పార్టీ నిరాకరణ

టోకియో, జూన్ 18

ఐసెన్‌హోవర్ టోకియోలోఉండే రోజుల్లో ప్రదర్శనలు మానవలసిందిగా జపాను ప్రభుత్వపార్టీ అయిన డెమొక్రటిక్ పార్టీ చేసిన ప్రతిపాదనను సోషలిస్టుపార్టీ నిరాకరించింది

దక్షిణాఫ్రికాతో దౌత్య సంబంధాలు తెంచుకోవాలి

శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ జూన్ 18

ఆసియా, ఆఫ్రికాఖండాల్లోనిదేశాలు దక్షిణాఫ్రికాతో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొని, దక్షిణాఫ్రికా వస్తువులను బహిష్కరించాలని ఆసియా ఆఫ్రికా సంఘీభావ సమితి అధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరీనెహ్రూ నేడు విజ్ఞప్తి చేశారు

జూన్ 26 వ తేదీన దక్షిణాఫ్రికా దినోత్సవం జరుపబడనిదిగా శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ విజ్ఞప్తిచేస్తూ యిలా తెలియజేశారు

"దక్షిణాఫ్రికా వస్తువుల బహిష్కరణ ద్వారా మనం ఇప్పటికప్పుడే చాలా బలంగా పొగుచూంది బిరా పస్పష్టంగా చెప్పగల తరుణం కూడా దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన జాతి వివక్షతా విధానం కొనసాగిస్తోంది గనుక ఆ ప్రభుత్వంపై యితర దేశాల ప్రభుత్వాలు తమ తర్కను తీసుకోవలసిన సమయం ఆసన్నమైంది

భారతదేశంలాంటి దేశాలు ఇప్పటికప్పుడేదక్షిణాఫ్రికాప్రభుత్వంతో తెగతెంపులు చేసుకొన్నాయి మలయా, ఘానా లాంటి దేశాలు దక్షిణాఫ్రికాను ఆర్థికంగా బహిష్కరించాలని నిర్ణయించుకోవడం మంచిపనే"

6 గురు సోషలిస్టుల అరెస్టు

జబల్‌పూర్, జూన్ 12

ఆహారధాన్యాల ధరలు తగ్గించడానికి ఇప్పుడున్న ఆహారధాన్యాల మార్కెట్టులో ప్రవేశించి, ఆగంచేశారనే కారణాన పోలీసులు నేడు ఆరుగురు సోషలిస్టు పార్టీ కార్యకర్తలను అరెస్టు చేశారు తర్వాత ఇందులో మార్పునను కదలిపేసి, మిగతావారిని జైలులో పెట్టారు

గత రాత్రి జబల్‌పూర్ పట్టణ సోషలిస్టుపార్టీ సమావేశకర్త అయిన డాక్టరు కె ఎల్ రూబేగోసహా 88 గురిని పోలీసులు తమ స్వాధీనంలోకి తీసుకొన్నారు

కావలిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

హైద్రాబాద్, జూన్ 18

ఆంధ్ర శాసనసభ కావలినియోజకవర్గ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కేవాల దశరథరామరెడ్డిగారు 14 వేల మెజారిటీతో గెల్చారు శ్రీ దశరథ రామరెడ్డిగారికి 25,059 వోట్లు, స్వతంత్ర అభ్యర్థి శ్రీ టి రామకృష్ణయ్యగారికి 10,927 వోట్లు వచ్చాయి

ప్రజాపార్టీ నాయకుడు శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డి మృతిచెందడంవలన ఈ ఉపఎన్నిక జరిగింది

జపానులో 'యు-2' విమానాల ఉనికి

టోకియో, జూన్ 18

ఆకాశంలో నుండి ఫొటోలు తీసే అమెరికా 'యు- 2' గస్తీ విమానాలు మూడు జపానులోనే ఉన్నాయని టోకియోలోని అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులతో అన్నారు

ఈ విమానాలను జపానులోని స్థావరాలనుండి ఒకేసారా దీనికి తరలించినట్లు హాంకాంగ్‌నుండి వెలువడిన వార్త తప్పు అని ఆయన అన్నారు

జపాన్‌లో ఐక్యబందోబస్తు ఏర్పాట్లు

ఎంతచేసినా భద్రతదుర్లభమని మంత్రి అనుమానం

టోకియో, జూన్ 18

ఐసెన్‌హోవర్ టోకియో వచ్చేటప్పుడు, ఆయన రక్షణ నిమిత్తం తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ తీసుకోవలసిందిగా జపాను ప్రధాని నొబుసుకె కిషి పోలీసు అధికారులందరికీ ఉత్తరువులు పంపారు

మంత్రివర్గ సభ్యుడూ, జాతీయ భద్రతాసంఘ అధ్యక్షుడూ అయిన కనిచిరో ఇషిమారాకు కూడా యీ వుత్తరువు అందజేశారు

"ఐసెన్‌హోవర్ రక్షణ విషయంలో మాకు సంపూర్ణ విశ్వాసం ఉందని నేను చెప్పలేను అయితే మానవ సాధ్యమయినదంతా చేస్తాను" అని ఇషిమారా తన కార్యదర్శి ద్వారా రాయిటర్ విలేకరికి తెలియజేశారు

ఐసెన్‌హోవర్ రక్షణ ఏర్పాట్ల విషయమై ప్రధాని కిషి ఈనెల పోలీసు అధికారుల సమావేశం జరిపారు

ఐసెన్‌హోవర్‌కి ఎలాంటి అపాయమూ రాకుండా కాపాడడానికి తమ ప్లానులను ఆ అధికారులు తెలియజేశారట ఈ ప్లానుల ప్రకారం, టోకియో విమానాశ్రయంనుండి, నగరంలోని రాజ ప్రాసాదానికి ఐసెన్‌హోవర్ వెళ్ళేప్పుడు, ఆయనకు కాపలా కింద జాతీయ పోలీసులను నియోగిస్తారట

విమానాశ్రయం నుండి ఐసెన్‌హోవరూ, జపాన్ చక్రవర్తి హిరోహిటోలు, టాపు దించిన కారులో రావాలని మొదట అనుకున్నారు కాని జేమ్స్ హాగర్టీ అనుభవం చూచిన తరువాత ఆ ఉద్దేశం మానుకొని, తుపాకి గుళ్ళు కూడా చొరజాలనటువంటి అద్దాలగల ఒక సెలూన్ కారులోనే వారిద్దరూ విమానాశ్రయంనుండి నగరంకి రావాలని ఇప్పుడు నిర్ణయించారు

ఐసెన్‌హోవర్ రక్షణ ఏర్పాట్ల విషయములో జపాను సైనికదళాల సహాయాన్నిగాని, జపానులోని అమెరికా సైనికుల సహాయాన్నిగాని అడిగే ఉద్దేశం ఇప్పటివరకు లేదని పోలీసు అధికారులు తెలిపారు

అమెరికా వ్యతిరేక ప్రదర్శనల్లో పాల్గొంటున్న వన్నీ వర్గాల వారు ప్రేలుడు సామగ్రి కొనడానికి ప్రయత్నిస్తున్నట్లు తమకు తెలియవచ్చిందని రాయిటర్ వార్తాసంస్థకారు జపాను పోలీసు అధికారులతో చెప్పి, ఇదెంత వరకు నిజమని అడిగారు అది నిజమనిగాని, కాదనిగాని చెప్పడానికి అధికారులు నిరాకరించారు

హైడ్రోజన్ ఆయుధాలతో ప్రపంచం చుట్టూ గస్తీ విమానాలు

బ్రిటన్ - అమెరికాల ప్రమాదకర చర్య

లండన్, జూన్ 18

బ్రిటిష్ ప్రభుత్వం తన హైడ్రోజన్ ఆయుధాలను ఇప్పటికన్నా ఇంకా ఎక్కువమోతాదులో సర్దడానికి నిశ్చయించిందని బ్రిటిష్ రక్షణశాఖ ప్రతినిధి తెలియజేశారు

బ్రిటన్, అమెరికా దేశాలుకలిసి, హైడ్రోజన్ బాంబులను అమర్చిన విమానాలను ప్రపంచంచుట్టూ నిరంతరం గస్తీ తిప్పాలనుకొంటున్నాయని పత్రికలలో పడిన వార్తలను గురించి వాఖ్యానిస్తూ ఆ ఉద్యోగి పై విషయం తెలిపారు ఆయన ఇంకా ఇలా అన్నారు

పత్రికలలో పడిన వార్తలు అంతా కలగాపులగం చేస్తున్నాయని నేననుకొంటున్నాను హైడ్రోజన్ ఆయుధాలను ఇంకా ఎక్కువ ప్రదేశాల్లో గర్జడంగురించి మాత్రమే గస్తీశాఖ మంత్రి చెప్పారు పత్రికలలో పడినవిధంగా ప్రపంచం చుట్టూ గస్తీ ఏర్పాటు చేయడం అనేది చాలా ఖర్చుతో కూడినపని"

వాషింగ్టన్ పరిస్థితికి సంబంధించి నంతవరకు ప్రస్తుత యుద్ధాతంకస్థితి కొనసాగుతుందని శ్రీ చావన్ అన్నారు

యుగోస్లావియాలో నాజర్

ప్యూగా, జూన్ 18

ఐక్య అరబ్బు రిపబ్లిక్ అధ్యక్షుడు గమాల్ నాజర్ ఈనెల యుగోస్లావియాలోని ప్యులా చేరుకున్నారు యుగోస్లావియా అధ్యక్షుడు టిటో ఆయనకు ఆప్యాయతతో స్వాగతం ఇచ్చారు

నాజర్ యుగోస్లావియాలో వారం రోజులుండి, టిటోతో సంభాషణలు జరుపుతారు 1954 తరువాత వీరిద్దరూ కలుసుకోవడం ఇదివేదవసారి ప్రస్తుతం జరుగనున్న సంభాషణలు చాలా ముఖ్యమయినవని రాజకీయ పరిశీలకులు అంటున్నారు

నాజర్ వెంట, ఆయన భార్య, కలుగురు బిడ్డలూ, ఐక్య అరబ్బు రిపబ్లిక్ ప్రభుత్వ ఉన్నతాధికారులూ వచ్చారు

నాజర్ గ్రీసు వెళ్ళి, అక్కడనుండి తన స్వంత విహార నౌకలో ప్యులా వచ్చారు నౌకనుండి నాజర్ కిందికి దిగగానే ఆయనకు శతఘ్ని వందనం సమర్పించారు తరువాత నాజర్, టిటో తక్కినవారంతా కలిసి ఫజాబా గ్రామంవెళ్ళి అక్కడినుండి టిటో విహారనౌకమీద ఆయన నివాస స్థానమైన బ్రియోనీదీవికి వెళ్ళారు

నాజర్ - టిటో సంభాషణలు

తటస్థ రాజ్యాల పాత్రను గురించి

బెల్‌గ్రేడ్, జూన్ 18

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్ యుగోస్లావియా అధ్యక్షులు టిటోగార్ల వారంరోజుల సంభాషణలు యీరోజే ప్రారంభం కానున్నాయి ఫ్రాన్సు శిఖరాగ్ర సమావేశం విఫలమైనందున, యీపరిస్థితిలో తటస్థ రాజ్యాలవైఖరిని గురించిచర్చిస్తారని యుగోస్లావియానుండి వెలువడిన వార్తలు తెలుపుతున్నాయి

వారింకా యీక్రింది విషయాలపై చర్చలు జరుపగలరని విశ్వసనీయ వర్గాలనుండి వార్తలు వస్తున్నాయి

తటస్థ రాజ్యాలన్నీ కలిసి ఒక వైఖరిని తీసికోగల విషయంపైన చర్చించగలరనీ, అంతర్జాతీయ ఉద్రిక్తతను సడలించడానికి తగిన నిర్ణయాలను తీసికోగలరనీ తెలుస్తూంది

వారు తమ చర్చల్ని మూడు భాగాలుగా విభజింపవచ్చునని తెలుస్తూంది

1 శిఖరాగ్ర సమావేశం తర్వాత తటస్థ రాజ్యాల పాత్ర

2 మధ్య ఆసియా, అరబ్ దేశాలు—

3 ఈ రెండు దేశాలమధ్య వుండవలసిన సంబంధాలు—

ఫ్రాన్సుకు రష్యాపత్రం

పారిస్ శిఖరాగ్ర సభకుముందు పంపినట్లు వార్త

లండన్, జూన్ 18

విఫలమైపోయిన పారిస్ శిఖరాగ్ర సభకు ఒకవారంరోజులముందు అంటే మే 9 వ తేదీన ఫ్రాన్సుకు సోవియట్ దేశం ఒక పత్రాన్ని పంపిందనీ, అందులో పశ్చిమ బెర్లిన్ భవితవ్యంపై ఒక తాత్కాలిక పరిష్కార మార్గాన్ని సూచించిందనీ ఇప్పుడు తెలియవస్తోంది ఈ పత్రం ఇంతవరకు ప్రచురితం కాలేదు

ఈ పత్రంలోని విషయాలను అమెరికా, బ్రిటన్ దేశాలకు ఫ్రాన్సు తెలియజేసిందనీ, మూడు రాజ్యాలు కలిసి ఆ పత్రంలోని అంశాలు తమకు ఆమోదయోగ్యం కావనే నిర్ణయానికి వచ్చాయనీ కూడ ఇక్కడి అభిజ్ఞవర్గాలవారి అభిప్రాయం

పశ్చిమబెర్లిన్ ప్రతిపత్తిని గురించి ప్రతిపాదిస్తూ ఆ పత్రంలో దానిపై జరిగే తాత్కాలిక ఒప్పందం రెండేండ్లపాటువుండాలనీ, ఆతర్వాత పశ్చిమ బెర్లిన్‌ను స్వేచ్ఛా నగరంగా మార్చేందుకు సోవియట్ దేశం ప్రతిపాదించిందని చెబుతున్నారు

అంతకుముందు గత నేడు కాలంలో జెనీవాలో జరిగిన విదేశాంగ మంత్రుల సమావేశంలో బెర్లిన్ నగరంపై జరిగే ఒప్పందం 18 మాసాల అవధిలో వుండాలని సోవియట్ సూచించింది పశ్చిమరాజ్యాలు యీ కాలపరిమితి కనీసం ఐదేండ్లువుండాలనికూడాంటాయి

నాగా 'తిరుగుబాటు' నాయకుడు లండన్‌రాక

లండన్, జూన్ 18

నాగా తిరుగుబాటు నాయకుడు శ్రీ బి ఫిజో గత శనివారంనాడు స్విట్జర్లాండునుండి లండన్ చేరుకున్నాడు కాని లండన్‌లో తను ఎక్కడ బసచేస్తున్నదీ తెలియడంలేదు

సంజీవయ్యపై సంతకాల ఉద్యమం

(1 వ పేజీ తరువాయి)

వీలున్న సంస్థ ఇదొక్కటే దీనికి కారణం నేడు సంజీవయ్యకు ముఖ్యమంత్రిగా ఉండడమే

అయితే మన ముఖ్యమంత్రికి వ్యక్తిగతంగా కొంతమంది సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభించారు ఇదివిఫలం కాకతప్పదు" అన్నారు శ్రీ సుంకెన వెంకట్రాజు

మహాసభకు 20వేలమంది వచ్చారు మహాసభ ప్రారంభిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నరోత్తమ రెడ్డి ఇలా అన్నారు

"మనం స్వతంత్రపార్టీని గురించి కాని లేక కమ్యూనిస్టు పార్టీని గురించి కాని ఆందోళన పడనక్కరలేదు వచ్చే ఎన్నికల్లో మనకెప్పు ఖాతాయం స్వతంత్రపార్టీకి ఈ జిల్లాలో పలుకుబడి వున్నదని బయటివారికి కొన్ని అపోహలున్నాయి కాని ఈ ప్రజా సందోహాన్ని చూస్తే అలాంటి అపోహలకు ఆస్కారం లేదనిపిస్తుంది

కొంతమంది స్వార్థపరులయిన కాంగ్రెసువారు వీటిని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు"

అంతకుముందు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య (శాసనసభ్యుడు) కాంగ్రెసుజండా ఎగురవేశారు

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కేంద్ర రక్షణ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యను, మాజీమంత్రి శ్రీ అన్నగాని భగవంతిరావును, గుంటూరుజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావును, సినిమా నటుడు శ్రీ జగ్గయ్యను జీపుల్లో ఊరేగించారు



ఒక సంవత్సరము వరకు గ్యారంటీ ఇస్తూ బడును
అందరి ఎన్నిక
ఛాంపియన్‌ను తయారు చేయువారు
గుజరాత్ ఇండస్ట్రీస్
ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-2
R.P. C/01-00/10



సర్కార్స్ పాలీటెక్నిక్

(లోగడసివిల్ ఇంజనీరింగ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ అనిఎలుపబడినది)

మచిలీపట్నం (స్థాపితం 1956)

గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు సివిల్ (ఓవర్సీరు డ్రాఫ్ట్స్‌మెన్ కోర్సు) మెకానికల్ ఎలక్ట్రికల్ శాఖలలో లోయర్ హయ్యర్ గ్రేడ్ కోర్సులు ఎటి అండ్ గిల్డు (లండన్) ఎ ఎం ఐ యం ఐ (లండన్) ఆటోమొబైల్ ఇంజనీరింగ్ పరీక్షలకు రేడియో సర్వీసింగ్ అండ్ ఇంజనీరింగ్ కోర్సులకు శ్రేష్ఠమైన శిక్షణ ఇవ్వబడుతోంది కనీ సార్హత ఎస్ ఎస్ ఎల్ ఎ ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి కేంద్ర రాష్ట్ర యింజనీరింగ్ సర్వీసులలో మంచి ఉద్యోగములు గ్యారంటీగా దొరకగలవు గొప్ప విద్యార్హతలుగల అనుభవశాలురైన ఇంజనీర్లచే నడిపించబడుచూ రాష్ట్రమంతటిలో హెచ్చు ఫలితములను ఫస్టుక్లాసులు పొందుటకు ప్రఖ్యాతిగాంచిన సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఈ కోర్సులు ఇదివరకు ఏర్పరచబడి